నేటి దినపత్రిక
సూర్య
17 వ వసంతంలోకి
వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా
శుక్రవారం 3 నవంబర్ 2023 : పేజీలు 10

# గ్రామ స్వరాజ్యమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం : కలెక్టర్ గిరీష పిఎస్



**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న గ్రామ సచివాలయం, ఆర్ బి కే, డిజిటల్ లైబ్రరీ, తదితర ప్రభుత్వ భవనాలలో అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ తెలిపారు. గురువారం ఉదయం, అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం గాలివీడు మండలం గోరాన్ చెరువు గ్రామంలో సచివాలయం, రైతు భరోసా కేంద్రం, విలేజ్ హెల్త్ క్లినిక్, బల్క్ మిల్క్ ప్రాసెసింగ్ యూనిట్, డిజిటల్ లైబ్రరీ భవనాలను, పక్కిరెడ్డిగారిపల్లె (గాలివీడు-2) సచివాలయ భవనాన్ని రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ గిరీష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా సచివాలయం, ఆర్‌బికే, విలేజ్ హెల్త్ క్లినిక్, బల్క్ మిల్క్ ప్రాసెసింగ్ యూనిట్, డిజిటల్ లైబ్రరీ భవనాలను నిర్మిస్తోందని, గ్రామాలలోని ప్రజలకు అన్నిరకాల సేవలు వీటి ద్వారా అందించబడతాయని, వీటిని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఆర్.బి.కెలలోని కియోస్క్ యంత్రాలను ప్రజలు వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రైతులకు అందించే వివిధ పురుగు మందులు, పశువులకు సంబంధించిన మందుల గురించి వ్యవసాయ శాఖ అధికారులు జిల్లా కలెక్టర్కు మరియు ఎమ్మెల్యేకు వివరించారు. శాసనసభ వ్యవహారాల సమన్వయకర్త మరియు రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ... సచివాలయాల ద్వారా గ్రామ స్వరాజ్యమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, ముఖ్యమంత్రి జగనన్న నాయకత్వంలో గ్రామ స్వరాజ్యం అందించేందుకు సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, డిజిటల్ లైబ్రరీలు, తదితర భవనాలను గ్రామాలలోనే నిర్మించి గ్రామీణ ప్రజలకు విస్తృత సేవలు అందిస్తోందని తెలిపారు. సేవలను అందిస్తున్న అధికారులందరూ సమన్వయంతో పనిచేసి ప్రజలందరికీ ఎటువంటి ఆలస్యం లేకుండా సేవలను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## నిర్దేశించిన గడువులోగా
# రీ సర్వే పనులు పూర్తి చేయాలి

**-సీసీఎల్ఏ స్పెషల్ సీఎస్ జి.సాయి ప్రసాద్**



**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** రీ సర్వే కార్యక్రమం ద్వారా భూ సమస్యలన్నీ పరిష్కరించడం జరుగుతుందని, ఈ దిశగా అధికారులు సమన్వయంతో పనిచేసి రీ సర్వే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని సీసీఎల్ఏ స్పెషల్ సీఎస్ జి.సాయి ప్రసాద్ అన్ని జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లను ఆదేశించారు. గురువారం విజయవాడలోని తన కార్యాలయం నుండి సంబందిత శాఖల కార్యదర్శులతో కలిసి వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకం, రీ సర్వే కార్యాచరణ, అమలుపై అన్ని జిల్లాల కలెక్టర్లు, జేసీలతో సీసీఎల్ఏ స్పెషల్ సీఎస్ వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్షించారు. రాయచోటి కలెక్టరేట్ లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, కెఆర్ఆర్ సిఎస్‌డిసి శ్రీలేఖ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీసీఎల్ఏ స్పెషల్ సీఎస్ జి.సాయి ప్రసాద్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఉన్న భూ సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రీ సర్వే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. 3వ విడత రీసర్వే కార్యక్రమాన్ని నిర్దేశించిన గడువులోగా పూర్తి చేసేందుకు సంబంధిత అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలన్నారు. రీ సర్వే ద్వారా భూమి హద్దుల సమస్యలు పక్కాగా నిర్ధారించవచ్చన్నారు. లక్ష్యం మేరకు గ్రౌండ్ ట్రూతింగ్ చేయాలని అధికారులను ఆదేశించారు. రీసర్వే సందర్భంగా క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సాంకేతిక సమస్యలను మిగతా 2లో

## ఎన్ని యాగాలు చేసిన పులివెందులలో
# జగన్ గెలుపు ఆపలేరు

**-పులివెందుల మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్**




**పులివెందుల మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్నియాగాలు యజ్ఞలుచేసిన పులివెందులలో జగన్మోహన్ రెడ్డి గెలుపును ఆపలేరని రాష్ట్రంలో అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేసింది జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలోని వైకాపా ప్రభుత్వమేనని పులివెందుల మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ పేర్కొన్నారు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ కార్యాలయం నందు ఏర్పాటు చేసినటువంటి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ లక్షల కోట్ల ప్రజా సొమ్మును దుర్వినియోగం చేస్తూ ఎన్నో స్కాములో నిందితుడై తన నిర్దోషిత్వాన్ని నిరూపించుకోలేక కోట్లు వెచ్చించి ఢిల్లీ నుంచి తెచ్చుకున్న లాయర్లతో అనారోగ్య కారణంగా బెయిల్ పొందారని, దేశంలో ఏనాయకుడు మిగతా 2లో



# జమ్మలమడుగులో వీధి కుక్కల స్వైర విహారం

**-చిన్నారులను, పాదచారులను వెంటపడి కరుస్తున్న కుక్కలు**

**జమ్మలమడుగు మేజర్ న్యూస్:** జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని గడ్డా వీధి, గూడు మస్తాన్ వలీ దర్గా వీధి, బ్యాంకు కాలనీ, దిగువపట్నం కాలనీ, నెహ్రూ నగర్ కాలనీ, ఎస్‌పిజి క్వార్టర్స్, గంగమ్మ దేవాలయం వెనుక బాగాన ఉన్న అలాగే నేతాజీ నగర్ ఎత్తపు వారి కాలనీలలో వీధులలో మరియు



బెల్లాల వీధిలో వీధి కుక్కలు, పిచ్చికుక్కలు ఎక్కడ పడితే అక్కడ గుంపులు గుంపులుగా పదుల సంఖ్యలో స్వైర విహారం చేస్తున్నాయి. ఈ వీధికుక్కల గుంపువీధుల్లో ఆడుకుంటున్న చిన్నారులపై దాడులు చేస్తూ చిన్నారులను గాయపరుస్తున్నాయి. అంతే కాకుండా వాటిని తరిమేందుకు ప్రయత్నించిన ప్రజలపై మరియు దారిలో సైకిళ్లు, స్కూటర్లపై వెళుతున్న వాహనదారులపై, పాదచారులపై వెంట పడి మరీ కరుస్తున్నాయి. నవంబర్ 1న బుధవారం జమ్మలమడుగు మున్సిపాలిటీలోని బేపారి వీధి, గడ్డా వీధి, గూడుమస్తాన్ వలి దర్గా వీధులలో దాదాపు 10 - 15 మంది పిల్లలను వీధి కుక్కలు, పిచ్చికుక్కలు వెంటపడి మరి గాయపరిచాయి. దీంతో జమ్మలమడుగు ప్రభుత్వ ఆసుపత్రిలో, ప్రైవేటు వైద్యశాలల్లో చికిత్స కోసం కుక్కల బారిన పడ్డ చిన్నారులను తీసుకొని వారి తల్లిదండ్రులు గుంపులుగా వచ్చారు. మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి జమ్మలమడుగు పట్టణంలోని అన్ని వీధుల్లో విచ్చలవిడిగా పిచ్చి కుక్కలను పట్టుకొని వాటిని చంపేయడం గాని, వాటిని ఊరికి దూరంగా వదిలేయాలని లేకపోతే మున్సిపాలిటీలోని అన్ని ప్రాంతాల్లో చిన్నారులను కుక్కలు గాయపరుస్తాయని ప్రజలు వాపోతున్నారు. మున్సిపల్ అధికారులు ఏ మేరకు స్పందిస్తారో వేచి చూడాల్సిందే.



సూర్య
www.suryaa.com

శుక్రవారం
3 నవంబర్ 2023

## అధిక ఫీజులతో దద్దరిల్లిస్తున్న ప్రైవేట్ పాఠశాలలు

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు పట్టణంలో ప్రైవేటు పాఠశాలల్లో పదవ తరగతి పరీక్షల ఫీజు 2000 రూపాయల పైగావసూలు చేస్తున్నారని, విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా ప్రభుత్వ ఫీజులు ప్రకారమైతే కేవలం 150 రూపాయలు ఉంటుందని అయితే ప్రైవేటు పాఠశాలలోని యాజమాన్యం ముక్కు పిండి 2000 రూపాయలు పరీక్ష రుసుమును వసూలు చేస్తున్నారని, దీనిపై జిల్లా ఉన్నతాధికారులు చొరవ చూపి ఫీజుల నియంత్రణ చేపట్టాలని కోరుతున్నారు. ముఖ్యంగా వీటిపై కొంతమంది విద్యార్థుల తల్లిదండ్రులు విలేకరుల దృష్టికి తీసుకొచ్చారు. .ఏది ఏమైనప్పటికీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం 2000 రూపాయలు వసూలు చేయడం అత్యంత దారుణమైన విషయమని దీనిపై విద్యార్థి సంఘాలు కూడా ధ్వజమెత్తు తున్నారు.

## జేఎన్టీయూ కళాశాల ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు స్వీకరించిన ప్రొఫెసర్ ఆర్. రమణారెడ్డి



**పులివెందుల రురల్ మేజర్ న్యూస్:**పులివెందుల జేఎన్టీయూ కళాశాల నూతన ప్రిన్సిపాల్‌గా ఈసీఈ డిపార్ట్మెంట్‌కు చెందిన ప్రొఫెసర్ ఆర్.రమణారెడ్డి గురువారం ఉదయం 11 గంటలకు బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు జేఎన్టీయూ అనంతపురం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సి.శశిధర్ ఉత్తర్వులు జారీ చేశారు. నూతన ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఆర్.రమణారెడ్డి ఈ కళాశాలలో ఈసీఈ డిపార్ట్మెంట్ విభాగాధిపతిగా, ప్లేస్మెంట్ ఆఫీసర్‌గా, వైస్‌ప్రిన్సిపాల్‌గా తన బాధ్యతలు నిర్వర్తించారు. ఈయన వివిధ జాతీయ లేదా అంతర్జాతీయ పత్రికలు మరియు సమావేశాలలో 148 సాంకేతిక పత్రాలను ప్రచురించారు. ఈయనకి రెండు పేటెంట్లు లభించాయి మరియు మరో మూడు ప్రోగ్రెస్‌లో ఉన్నాయి. ఈయన కోసం పాఠ్య పుస్తకాలు వ్రాసాడు.ఈయన. వైర్లెస్ ఆంటినా అండ్ మైక్రో సొసైటీ ప్రెసిడెంట్‌గా కూడా తన బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన ఏపిఎస్‌సిహెచ్‌ఈ చైర్మన్ ప్రొఫెసర్ కే.హేమచంద్రారెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జేఎన్టీయూ వైస్ ఛాన్సులర్ ప్రొఫెసర్ జి.రంగ జనార్దన్, రెక్టార్ ప్రొఫెసర్ ఎం.విజయ కుమార్,రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సి.శశిధర్ తనపై ఉంచిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి కళాశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కళాశాల వివిధ డిపార్ట్మెంట్లకు చెందిన విభాగాధిపతులు, అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## సరైన రోడ్డు లేక ప్రజలు ఇబ్బందులు



**మైదుకూరు మేజర్ న్యూస్:**మ్కెదుకూరు మున్సిపాలిటీలోని 11 వ వార్డులో గల వీధిలో సరైన రోడ్డు లేక 15 సంవత్సరాల నుండి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని గడప గడప ప్రోగ్రాంలో ఎమ్మెల్యేదృష్టికి తెలిపినము ఎమ్మెల్యే స్పందించి రోడ్డును వేపిస్తాను అని తెలిపినారు.మున్సిపల్ అధికారులకు ఆదేశాలు జారీచేశారు.ఆ వెంటనే ఉన్న గ్రావెల్ రోడ్డు ను జేసీబీతో ఎత్తి వేశారు చేసిన జులై 28వ రోజు నుండి ఈరోజు వరకు సుమారు 4 నెలలు అవుతున చెప్పిన ఎమ్మెల్యే గాని సంబంధిత కౌన్సలర్‌గాని అధికారులుగాని కాంట్రాక్టర్ గాని కొన్ని వందలసార్లు ప్రజలు మొర పెట్టుకున్న ప్రజలు నడకదారి కూడా లేక ఇబ్బంది పడుతున్న ఇంతవరకు ఎలాంటి స్పందన లేనటి వంటి వీరి పైన ప్రజలు తీవ్ర స్థాయిలో అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికి అయిన స్పందించి ఈ రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలని విధి ప్రజలు డిమాండ్ చేస్తున్నారు లేనిపక్షంలో మునిసిపల్ ఆఫీస్ సంబంధించిన సచివాలయం ఆఫీస్ ముట్టడి చేస్తామని విధి ప్రజలు తెలిపినారు.

## వరిలో పంటకోత ప్రయోగం

**సిద్దవటం మేజర్ న్యూస్:**మండలంలోని వంతాటిపల్లి రైతు భరోసా కేంద్రం పరిదిలోని ఎస్. రాజంపేట రెవెన్యూ గ్రామంలో వరి పంటలో పంట కోత ప్రయోగాన్ని నిర్వహించడం జరిగిందని బద్వేల్ వ్యవసాయ సహాయ సంచాలకులు ఎం. నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్. రాజంపేట గ్రామంలోని గంగాధర్ అనే రైతు పొలంలో 5.5 మీటర్లలో పంట కోత ప్రయోగాన్ని నిర్వహించామన్నారు. ఈ ప్రయోగంలో 17.100 కిలోల దిగుబడి నమోదు చేయడం జరిగిందన్నారు. పంటకోత ప్రయోగంలో ఉత్పత్తి ఉత్పాదకత అంచనాతోపాటు, పంటల బీమా మదింపుకు కూడా ఈ దిగుబడి అంచనా ప్రయోగం చాలా



కీలకమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఐ ఎఫ్సీ బ్యాంకు ప్రతినిధి టి. ఆశోక్ కుమార్, రైతు భరోసా కేంద్రం సహాయకులు ప్రేమ కుమార్, రైతులు పాల్గొన్నారు.

## రీ సర్వే పనులు పూర్తి చేయాలి

**(మొదటి పేజీ తరువాయి)**ఎప్పటికప్పుడు పరిష్కరించుకుని ముందుకు వెళ్లాలన్నారు. సవరణలు, మ్యూటేషన్స్ కోసం అందిన దరఖాస్తులను నిర్దేశించిన సమయంలోగా పరిష్కరించాలన్నారు. భూ రికార్డుల సవరణ, 22 ఏ, మ్యూటేషన్స్ కోసం అందిన దరఖాస్తులపై వి.ఆర్.ఓ.లు, తహసీల్దార్లు క్షేత్ర స్థాయిలో విచారణలు జరిపి క్లియర్ చేయాలన్నారు. రెవెన్యూ కార్యక్రమాల అమలు తీరుపై జిల్లా కలెక్టర్లు చర్యలు చేపట్టాలన్నారు. నవంబర్ 14వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ ఎస్టీలకు కేటాయించిన స్మశాన వాటికల స్థలాలు వారికి కేటాయించడం జరుగుతుందని ఇందుకు సంబంధించి ఎస్సీ ఎస్టీలకు కేటాయించిన బరియల్ గ్రౌండ్ కు హద్దులు చూపించాలన్నారు. 20 సంవత్సరాలు దాటిన డికెటి భూములు ఆయా భూ యజమానులకు భూమి అమ్ముకునే వెసులుబాటు కల్పించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఇనాం భూములు అమ్ముకునే వెసులుబాటు కూడా కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు చర్యలు చేపట్టాలన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ మాట్లాడుతూ.... అన్నమయ్య జిల్లాలో రీ సర్వే పనులు నిర్దేశించిన గడువు లోపల పూర్తిచేసేందుకు అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలన్నారు. రీ సర్వే కార్యక్రమాన్ని నిర్లక్ష్యం చేయకుండా చేపట్టాలని ఇందుకు ఆర్డీవోలు, తహశీల్దార్లు రీ సర్వే పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. కోర్టు కేసులను జాగ్రత్తగా పరిశీలించి సమస్యలు లేకుండా చూడాలన్నారు. ఈ సర్వేను పూర్తిచేయడం ద్వారా ప్రజలకు మేలు జరుగుతుందన్న విషయాన్ని గుర్తు పెట్టుకొని ప్రతి ఒక్కరూ బాధ్యతతో పని చేయాలన్నారు. జిల్లాలో ఎస్సీ ఎస్టీలకు కేటాయించిన స్మశాన వాటికల స్థలాలకు వెంటనే హద్దులు చూపించాలని తహసిల్దార్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ల్యాండ్ అండ్ సర్వే ఏడి జయరాజ్, డిప్యూటీ తహసిల్దార్ క్రాంతి కుమార్, సర్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెన్నాకు సాగునీరు విడుదల

**చెన్నూరు మేజర్ న్యూస్:** పెన్నా నది నుండి కేసీ కెనాల్ ఆయకట్టు ద్వారా వరి, జొన్న,మినుము పంటలు సాగు చేస్తున్న రైతులకు కేసి కాలువ నీటి పారుదల ఆధారపడిన సాగుచేసిన పంటలకు నీటి పారుదలకు ఇబ్బంది లేకుండా ఉండేందుకు మైలవరం జలాశయం నుండి పెన్నా నదికి సాగునీటి, త్రాగునీటికి ఇబ్బంది లేకుండా ఉన్నతాధికారుల నిర్ణయం మేరకు గురువారం 200 క్యూసెక్కుల నీటిని పెన్నా నదికి నీటిని విడుదల చేసినట్లు మండల అగ్రికల్చర్ అధికారి శ్రీదేవి ఒక ప్రకటనలో తెలియజేశారు.రైతులు పెన్నా నది నుండి కేసి కాలువ ద్వారా ఆధారపడి సాగుచేసిన పంటలను కాపాడేందుకు 200 క్యూసెక్కుల నీటిని పెన్నా నదిలోకి విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఆదినిమాయిపల్లి ఆనకట్ట వద్ద నుండి కేసి కాలువ యొక్క పంట నీటి అవసరాలు,పెన్నా నది పరివాహక గ్రామస్తులకు త్రాగునీటి కొరత లేకుండా నీటి విడుదల చేసినట్లు ఆమె తెలియజేశారు.

## ఆంధ్రప్రదేశ్ ఉజ్వల భవిష్యత్తు టిడిపితోనేసాధ్యం

**చిట్వేలి మేజర్ న్యూస్** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం చెర్లోపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ రైల్వేకోడూరు ఇంచార్జ్ కస్తూరి విశ్వనాథ నాయుడు ఆధ్వర్యంలో భవిష్యత్తు గ్యారంటీ జాబ్ షూరిటీ కార్యక్రమం చెర్లోపల్లి లో ప్రారంభమైనది ఈ కార్యక్రమంలో కస్తూరి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రజల భవిష్యత్తు బాగుండాలి అంటే తెలుగుదేశం పార్టీ రాబోవు సాధారణ ఎలక్షన్లలో ప్రతి ఒక్కరూ ఓటు వేయవలసిందిగా ఆయన కోరారు నేడు ప్రభుత్వ చర్యలు ప్రతిపక్ష పార్టీలను కక్షపూరితంగా ఇబ్బంది పెట్టాలని చూస్తున్నాయి గాని ప్రజల సంక్షేమానికి ప్రాముఖ్యత ఇవ్వకపోవడం అభివృద్ధి కనుచూపులో కూడా కనబడకపోవడంనిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతూ ప్రజల జీవనం మీద తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రాజధాని ఇప్పటికీ ఏదో తెలియని అయోమయంలో ఉన్నామని చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా వస్తే మరో హైదరాబాదును తలదన్నే విధంగా అమరావతిని డెవలప్ చేస్తాడని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు కేకే చౌదరి రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి బాలకృష్ణ యాదవ్ అనంతయ్య రంగయ్య కోటయ్య చిన్నయ్య సుబ్రహ్మణ్యం రామచంద్ర కరీం భాషా బాబు పెంచలయ్య కోటయ్య నరసింహులు రాజా నవీన్ ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.



## డిగ్రీ కళాశాలలో పిడికెడు బియ్యం కార్యక్రమం

**పోరుమామిళ్ల మేజర్ న్యూస్:** పోరుమామిళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సాల్ డాక్టర్ నరేష్ ఆధ్వర్యంలో గురువారం"స్టూడెంట్ బెస్ట్ ప్రాక్టీసులో" భాగంగాదీన జనోద్ధరణ పథకం క్రింద "పిడికెడు బియ్యం" కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం విధ్యార్థులలోమానవత



దృక్పథాన్ని, ఇతరులకు సహకరించే గుణాలను పెంపొందించడం అన్నారు ఈ కార్యక్రమంలో విధ్యార్థులు,అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అందరూ వారికి తోచినంత బియ్యాన్ని కళాశాలకు ఇవ్వడం జరిగిందన్నారు. ఆ బియ్యాన్ని కళాశాల వారు వృద్ధాశ్రమాల లేదా అనాథ శరణాలయాలకు ఒక్కరోజు అన్నదానంకు వితరణగా ఇస్తామన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ప్రకాష్ రావు,డాక్టర్ సులోచన, శివారెడ్డి, బాబు రవిచంద్ర, నగేష్, మల్లిఖార్జన, పర్విన్,గురమ్మ, ఈశ్వరయ్య, సబిత, మధు మరియు విధ్యార్థులు పాల్గొన్నారు.

## జగన్ గెలుపు ఆపలేరు

**(మొదటి పేజీ తరువాయి)**చంద్రబాబు నాయకత్వంపై విశ్వాసం లేక మద్దతు ఇచ్చేవారు లేరని కేవలం ప్యాకేజీ కోసమే పవన్ కళ్యాణ్ చంద్రబాబు పంచన చేరారని, రాష్ట్రంలో తెదేపా ప్రభుత్వంలో బడుగు బలహీన వర్గాల వారు ఏ మేరకు లబ్ధి పొందారు మరియు వైకాపా ప్రభుత్వంలో ఏ మేరకు లబ్ధి పొందింది గణాంకాలతో వివరించేందుకు సిద్ధంగా ఉన్నామని, చంద్రబాబు పులివెందుల పర్యటనలో పులివెందుల అభివృద్ధి గురించి అపహాస్యం చేస్తూ మాట్లాడుతుంటే పక్కనున్న మన ప్రాంత నాయకులు పట్టించుకోలేదని ఏది ఏమైనప్పటికీ రానున్న కాలంలో సింహం లాంటి జగన్ ప్రజా మద్దతుతో సింగిల్గానే వస్తారని జగన్ విజయాన్ని ఆపే శక్తి ఏ వ్యక్తికి గాని పార్టీకి గాని లేదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐకాప నాయకులు వాల్మీకి చైర్మన్ నారాయణస్వామి, సోఫాల వీర, కౌన్సిలర్ కిషోర్ మరియు రసూల్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద దర్గాలో మొక్కులు తీర్చుకున్న టిడిపి నాయకులు

**కడప బ్యూరో, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు కు బెయిల్ రావాలని పెద్ద దర్గాలో పూజలు చేశామని పెద్ద దుర్గా స్వామి దీవెనలతో మా నాయకులు బయలు పై విడుదలైన సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశామని తెలుగుదేశం పార్టీ కడప నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ వి ఎస్ అమీర్ బాబు సీనియర్ నాయకులు ఆలం ఖాన్ పల్లె లక్ష్మీ రెడ్డి సీనియర్ నాయకులు దుర్గాప్రసాద్ యువ నాయకులు మన్మోహన్ రెడ్డి లు తెలిపారు అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ మా నాయకులు ఆరోగ్యం త్వరగా కుదుటపడాలని అమీన్ పీర్ పెద్ద దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఆరోగ్య సమస్యలను అధిగమించాలని ప్రార్థన నిర్వహించామని తెలిపారు. టిడిపి తిరిగి అధికారంలోకి వచ్చి చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. జగన్ ప్రభుత్వంతో ప్రజలు అతలాకుతల మయ్యారని ఆంధ్రప్రదేశ్ అన్ని విధాల అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు నాయకత్వం ఎంతైనా అవసరమని అన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు, నగర ఉపాధ్యక్షులు కొండ సుబ్బయ్య తెలుగు యువత అధ్యక్షులు వెంకటేష్ యాదవ్ నాయకులు ఓబుల్ రెడ్డి, నవికోట శీను, మామిళ్ళ శివ, గంధం లక్ష్మణ్, జయరామి రెడ్డి, ఉక్కాయ పల్లె రాజు, రెహమాన్, ఇమ్రాన్ అల్లి హరినాథ్ రెడ్డి రాయల్ కరిముల్లా ఇప్పర్ల నాగేంద్ర నాయుడు మీనాక్షి, స్వర్ణలత, మన్నూరు సురేష్, చిప్పగిరి శీను పాల్గొన్నారు.



# బూటకపు హామీలతోవస్తున్న చంద్రబాబుని ఎవ్వరు నమ్మరు : యం యల్ ఏ మేడా



**రాజంపేట ప్రతినిధి /ఒంటిమిట్ట మేజర్ న్యూస్:** ఒంటిమిట్ట మండల కేంద్రం లోని హరిత కళ్యాణ మండ పం నందు వైఎస్ఆర్సిపి ప్రజా ప్రతినిధులతో సచివాలయం కన్వీనర్లతో గృహ సారుదులతో జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమానికి రాజంపేట శాసనసభ్యులు మేడా వెంకట మల్లికార్జున్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సభను ఉద్దేశించి మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎన్నికలకు ముందు మేనిఫెస్టోలో ప్రజలకు చెప్పిన హామీల్లో 98% హామీలను నెరవేర్చారు నవరత్నాలు పథకాలను ప్రవేశపెట్టి అమ్మఒడి, జగనన్న విద్యా దీపన, వసతి దీవన, వైయస్సార్ చేయూత, వైయస్సార్ పెన్షన్, వైయస్సార్ ఆసరా, వైయస్సార్ రైతు భరోసా, నాడు నేడు, పేదలందరికీ ఇల్లు, పెన్షన్ పెంపు, పథకాలను ప్రవేశపెట్టారు రాజంపేట నియోజకవర్గంలో దాదాపు 1215 కోట్లు ఖర్చు చేసిన ఘనత మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి కి దక్కుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్లు ఆకేపాటి వేణుగోపాల్ రెడ్డి ,ఇరుగంరెడ్డి సుబ్బారెడ్డి, వైయస్సార్సీపి పార్టీ ఒంటిమిట్ట మండల అధ్యక్షులు గజ్జల శ్రీనివాసులు రెడ్డి ఒంటిమిట్ట మండల జెసిఎస్ కన్వీనర్ రఘురాం రెడ్డి, వైస్ ఎంపీపీ గీతా, ఎంపీటీసీ నారాయణ రెడ్డి సర్పంచులు లక్ష్మీనారాయణ రెడ్డి, ఓబుల్ రెడ్డి శివ నారాయణ, వెంకట్ రెడ్డి ,బ్యాంక్ శివారెడ్డి పన్నీరుచంద్ర, భాషా, సుజాత, మట్టపంపల్లి భాషా శేఖర్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు గృహ సారదులు సచివాలయం కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గురు పేకాట రాయులు అరెస్టు



**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్:**మండలంలోని కస్తూరి రాజు గారి పల్లి పరిసర ప్రాంతాలలో పేకాట ఆడుతుండగా గురువారం దాడులు నిర్వహించి ముగ్గురిని అదుపులో తీసుకొని కేస్ నమోదు చేసినట్లు ఎస్సై మల్లికార్జున్ రెడ్డి తెలిపారు. ఈ ప్రాంతాలలో నాటసార స్థావరాలపై తనిఖీలు నిర్వహిస్తుండగా పేకాట రాయుళ్లు దొరికారని వీరి వద్ద నుంచి 25200 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు.ఈ ముగ్గురిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఇంచార్జ్ ఎంపీడీవోగా ప్రసాద్



**వల్లూరు మేజర్ న్యూస్:**వల్లూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా ఈవోపీఆర్డి కె ఆర్ ఎం ప్రసాద్ బాధ్యతలు స్వీకరించారు, ఇక్కడ ఎంపీడీవో గా పనిచేస్తున్న కె జుబేదా డివిజనల్ లెవెల్ డెవలప్మెంట్ ఆఫీసర్ గా పదోన్నతి పొందారు, ఆమె స్థానంలో వల్లూరు ఈవోపీఆర్డి గా ఉన్న ప్రసాద్ కు పూర్తి అదనపు బాధ్యతలతో ఇంచార్జ్ ఎంపీడీవో గా నియమిస్తూ జిల్లా ప్రజా పరిషత్ సీఈవో ఎం సుధాకర్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు, ఈ మేరకు బాధ్యతలు స్వీకరించిన ఇంచార్జ్ ఎంపీడీవోకు సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

## ప్రతిభ కనబరిచిన విద్యార్థిని



**ములకలచెరువు,మేజర్ న్యూస్:** ములకలచెరువు మండలంలోని స్థానిక ఎస్పివిబి పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థిని కే పవిత్ర తంబళ్లపల్లి నియోజకవర్గస్థాయిలో జరిగిన ఆటల పోటీలలో 200 మీటర్ల పరుగు పందెంలో రెండవ స్థానం మరియు జావలింగ్ లో మూడవ స్థానంలో నిలిచి తన ప్రతిభను కనబరిచింది. విద్యార్థిని పవిత్రను మండల విద్యాశాఖ అధికారి ఎన్ వెంకటరమణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి మరియు ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు అభినందించారు.

## శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు పంపిణీ

**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె లోని టి ఎన్ వెంకట సుబ్బారెడ్డి మెమోరియల్ ప్రభుత్వ ఐటిఐ లో శిక్షణ పూర్తి చేసిన విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఇన్చార్జి ప్రిన్సిపాల్ నాగరాజు ఆకాంక్షించారు. గురువారం ఐటిఐ లో జరిగిన విద్యార్థుల స్నాతకోత్సవంలో భాగంగా 20 21-2023 ఏడాదిలో శిక్షణ పొంది పాసైన 74 మంది విద్యార్థులకు ఆయన సర్టిఫికెట్లు పంపిణీ తో పాటు సత్వర జీవనోపాధికి 18000 జీతంతో కూడిన ఉద్యోగ పత్రాలు సైతం అందజేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ అన్ని రంగాలలో పూర్తిగా వెనుకబడిన తంబళ్లపల్లె ప్రాంతంలో గత నాలుగు దశాబ్దాల క్రితం టిఎన్ కుటుంబీకులు ముందు చూపుతో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఉద్దేశంతో ఐటిఐ ఏర్పాటు చేసి వేలాదిమందికి జీవనోపాధి కల్పించి చరిత్రలో మిగిలిపోయారని ప్రశంసించారు. ఐటిఐ ప్రభుత్వ పరం చేసి మరింత అభివృద్ధికి పూర్తి సహకారం అందించిన టి.ఎన్ కుటుంబీకులు ఆదర్శప్రాయులని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఐటిఐ అధ్యాపక బృందం తో పాటు ఐటిఐ లో శిక్షణ పొందిన విద్యార్థులు పాల్గొన్నారు.




# టిటిడి అన్నదాన ట్రస్టుకు 3.5 టన్నులు కూరగాయలు వితరణ



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** తిరుమల తిరుపతి అన్నదాన ట్రస్టుకు మదనపల్లి కేజే మండి యజమానులు ఖాజాపీర్,దాదాపీరులు సుమారు 3.5 టన్నులు కూరగాయలు వితరణగా పంపడం జరిగింది. గురువారం స్థానిక వారపుసంత నందు జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మదనపల్లి వన్ టౌన్ సిఐ మహబూబ్ బాషా హాజరయ్యారు.ఈ సందర్భంగా కేజే మండి యాజమానులు సిఐకి ఘనస్వాగతం పలికారు.అనంతరం టిటిడి అన్నదాన ట్రస్టుకు కూరగాయలతో నింపిన వాహనాన్ని సిఐ పంపడం జరిగింది.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న తిరుమల శ్రీవెంకటేశ్వర స్వామి దర్శనం కోసం వచ్చే భక్తుల ఆకలి తీర్చేందుకు కేజే మండీ దాదా పీర్,ఖాజాపీర్ లు కూరగాయలు వితరణగా ఇవ్వడం పట్ల అభినందించారు.గత కొంత కాలంగా అనవాయితీగా టిటిడీ కి కూరగాయలు పంపడం పట్ల హిందూ-ముస్లిం మత సామరస్యానికి అద్దం పడుతుందన్నారు.అనంతరం మండి యజమానులు దాదాపీర్ మాట్లాడుతూ తన తండ్రి సాబ్ జాన్ ఆశయం మేరకు గత 10 ఏళ్లుగా పేదలకు,టిటిడికి కూరగాయలు పంపడం జరుగుతోందని చెప్పారు.తమ సంపాదనలో ఎంతో కొంతైనా పేదలకు పంచాలనే ఆశయం తో కుటుంబ సభ్యులు,ప్రజలు ఆశీస్సులుతో ఈ కార్యక్రమం నిర్విఘ్నంగా కొనసాగిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో హెచ్.సి రామ్మూర్తి,ఇమ్రోజ్,మస్తాన్, లల్లూ,సయ్యద్,ప్రసాద్,రాము,శివా రెడ్డి,సుదర్శన్ రెడ్డి,రెడ్డి రామ్,శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సాంకేతిక సామర్థ్యం పెంపుపై ఆర్బికే సిబ్బందికి శిక్షణ



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** సాంకేతిక సామర్థ్యం పెంపుపై రైతు భరోసా కేంద్రాల సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరిగిందని మదనపల్లి డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు దీక్ష కుమారి తెలిపారు.గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు నియోజకవర్గంలోని రైతు భరోసా సిబ్బందికి జరిగిన శిక్షణ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరైయ్యారు.ఈ సందర్భంగా పెరుమాళపల్లి బిఏఆర్ఎస్ ప్రధాన శాస్త్రవేత్త మాధవి లత మాట్లాడుతూ రబి పంటలో తీసుకోవలసిన జాగ్రత్తలు,చిరుధాన్యాల సంవత్సరాన్ని పురస్క రించుకుని రాగి,కొర్ర,అండ్రు కొర్రలు,సామలు మొదలైన పంటల సాగులో విత్తన నమోదు,మొక్కల సాంద్రత,కలుపు నివారణ మరియు సమగ్ర పంట యాజమాన్యం గురించి వివరించారు. అన్నమయ్య జిల్లా వనరుల కేంద్రం నుండి డిడిఏ సావిత్రి మరియు ఏడిఏ.వి శ్రీకాంత్ లు మాట్లాడుతూ వరి,వేరుశనగలో మేలైన యాజమాన్య పద్ధతుల గూర్చి తెలియజేశారు.ఈ క్రాప్-2023ఫిజికల్ అక్ నాలెడ్జ్ మెట్స్ వివరణ,మట్టి నమూనాల సేకరణ ఎరువులు ఇండెంట్స్,సేల్స్ మరియు డ్యూస్ గురించి సమీక్ష నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారులు మదనపల్లి,నిమ్మనపల్లి,రామసముద్రం, నాగప్రసాద్,యు.మురళీమోహన్, జి.మోహన్ కుమార్,ఝాన్సీలక్ష్మి,రైతు భరోసా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## అరాచక పాలనకు చమర గీతం తప్పదు



**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో వైకాపా అరాచక పాలనకు చమర గీతం పాడటానికి ప్రజలు సిద్ధం అయ్యారని మండల టిడిపి నాయకురాలు సిద్ధమ్మ తెలిపారు. గురువారం మండలంలోని జుంజురపెంట పంచాయతీలో టీడీపి నాయకులు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విడుదలైన సందర్భంగా ఘనంగా విజయోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు రెడ్డప్ప రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు తన రాజకీయ జీవితంలో ఏనాడు తప్పు చేయలేదని తప్పు చేయనీయడని ఆయన ప్రజలకు చేసిన సేవే శ్రీరామరక్షగా నిలుస్తుంది అన్నారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ బేరి శ్రీనివాసులు, కృష్ణమూర్తి నాయుడు, తేజ మూర్తి నాయుడు,ఉత్తమ్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి రామచంద్ర, చలపతి నాయుడు, తెలుగు యువత నరసింహులు, అల్లావుద్దీన్, కొట్టాల సుధాకర్, వినోద్ కుమార్, వెంకటస్వామి, రెడ్డప్ప, రఘుపతి నాయుడు, ఆంజనేయులు రామ్మోహన్ రెడ్డి కోటకొండ రెడ్డప్ప రాజేష్ గురుమూర్తి సలాది రాజశేఖర్ విజయ్ నాయక్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్‌ను తనిఖీచేసిన ఏబిసి ఆఫీసర్



**యర్రగుంట్ల మేజర్ న్యూస్:** మండలంలోని చిలమకూరు గ్రామం బీసీ హాస్టల్ నీ తనిఖీ చేసిన వెల్ఫేర్ ఆఫీసర్ జ్యోతి వారు మాట్లాడుతూ బీసీ హాస్టల్లో పిల్లలు తక్కువగా ఉండడం వలన ఉన్న పిల్లలు కూడా సరిగ్గా హాస్టల్ కి రాకుండా ఉండటంతో గతంలో రెండు నెలలు ఈ హాస్టల్ ని మూత వేయడం జరిగినది తర్వాత మళ్లీ పిల్లలు హాస్టల్ మాకు అవసరము మేము హాస్టల్ లోనే భోజనం తింటాము,మేము హాస్టల్లోనే పడుకుంటామనీ, మేము మంచిగా చదువుకుంటామని చెప్పి తెలపడంతో మళ్లీ హాస్టల్ ని క్రమంగా నడపాలని ఉద్దేశంతో వెల్ఫేర్ ఆఫీసర్ జ్యోతి మాట్లాడారు. బీసీ హాస్టల్లో వార్డెన్ గా పనిచేస్తున్న వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ పిల్లలకి వైద్యానికి సంబంధించిన మెడిసిన్ అలాగే దుప్పట్లు భోజనం చేసే పళ్ళెములు కూడా ప్రభుత్వం త్వరగా అందించేవిందంగా చూడమని అధికారి దృష్టికి తెచ్చారు.

## చంద్రబాబు, కొల్లు రవీంద్ర పై తప్పుడు కేసులు పెట్టడం సిగ్గుచేటు

**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్:** రూపాయి అవినీతి నిరూపించకుండా స్కిల్ డెవలప్మెంట్ విషయంలో చంద్రబాబును అక్రమ అరెస్టు చేశారు జైల్లో పెట్టి పైశాచిక ఆనందం పొందాడు జగన్మోహన్ రెడ్డి తర్వాత ఫైబర్ గ్రిడ్.. ఇన్నర్ రింగ్ రోడ్డు అంగళ్ళ ఘటన పైన కేసు పెట్టి వేధించడం. 4సంబీ కాలంలో తప్పుడు కేసులు పెట్టడం ఈ కేసులో కూడా ఆధారాలు బయట పెట్టకుండా ఆరోపణలు చేయడం దీనిని పైశాచికంగా ఆనందం పొందడం జగన్మోహన్ రెడ్డి నైజం. వైసీపీ ప్రభుత్వం రాకముందు మధ్య నిషేధమన్నాడు. అధికారంలోకి వచ్చిన తర్వాత అదే మద్యం మీద అప్పులు చేసి చెత్త బ్రాండ్లతో ఏపీ ప్రజలను బలి తీసుకుంటున్నాడు జగన్మోహన్ రెడ్డి. 4 సంలలో కల్తీ మద్యం అమ్మి లక్షల కోట్లు దోచుకున్న డబ్బు జగన్ రెడ్డి ప్యాలెస్ లో ధన ప్రవాహంగా చేరినది. 4 సంవత్సరా లలో కల్తీ మధ్య మమ్మి 40 లక్షల మంది ప్రజల ఆరోగ్యాన్ని పాడు చేశాడు. 30 వేల మంది కల్తీ మద్యం తాగి చనిపోవడం జరిగినది. ఇలాంటి జగన్ మోహన్ రెడ్డి చంద్రబాబును బీసీ నేత కొల్లు రవీంద్రను మద్యంలో ఏదో చేశాడంటూ తప్పుడు కేసులు పెట్టి వేధించడం చాలా దుర్మార్గమైన చర్య ఇలాంటి సైకో జగన్మోహన్ రెడ్డిను రాబోయే ఎలక్షన్లలో శాశ్వతంగా రాజకీయాలకు ప్రజలు దూరం పెట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. టిడిపి బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సుంకర వేణుగోపాల్ పార్లమెంట్ సాధికార కమిటీ కన్వీనర్ పంపావతిన నాగ సుబ్బరాయుడు. కడప పార్లమెంట్ బీసీ కార్యనిర్వాహక కార్యదర్శి సత్యసాయి సుబ్బరాజు నాయి బ్రాహ్మణ కార్యదర్శి మహేష్ కుమార్ మిగతా టిడిపి నాయకులు పాల్గొనడం జరిగింది.



## ఢిల్లీ అమృత కలశ యాత్ర విజయవంతం




**మైదుకూరు మేజర్ న్యూస్:** ఆజాదీకా అమృత మహోత్సవాలలో నా మట్టి – నాదేశం, నేల తల్లికి నమస్కారం –వీరులకు వందనం భాగంగా చేపట్టిన అమృత కలశ యాత్ర విజయవంతమైనట్టు కడప నెహ్రూ యువ కేంద్రం అధ్యక్షుడు మణికంఠ, అలాగే మైదుకూరు అమ్మా సేవా సమితి అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి శివశంకర్,నాగేశ్వరరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో వివిధ ప్రాంతాల నుంచి సేకరించిన మట్టిని కలశాలల రూపంలో అధికారులు తమకు అప్పగించారన్నారు వీటిని అక్టోబర్ 27,28 వ తేదీన కడప,అన్నమయ్య జిల్లా ల నుంచి ఢిల్లీకి బయలుదేరామన్నారు. ఢిల్లీ చేరుకున్న అనంతరం అమృత కలశాలలో దేశ ఐక్యత రాగాన్ని చాటుతూ ర్యాలీ నిర్వహించామన్నారు.పవిత్ర మట్టి కలిశాలను రాజ్ భవన్ లో అప్పగించిన అనంతరం దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మంగళవారం జాతిని ఉద్దేశించి సందేశం ఇచ్చారన్నారు. ఈ యాత్రకు సహకరించిన వివిధ శాఖల గ్రామ, పంచాయతీ, సచివాలయం మరియు అధికారులు, సచివాలయ, పట్టణ, మరియు పంచాయితీ పరిధిలోని క్షేత్రస్థాయి అధికారులు, పాఠశాలల, కళాశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపల్ లు, విద్యార్థులు పాత్రికేయుల సహకారం తాము ఎన్నడు మరువలేమన్నారు. స్వచ్ఛంద సంస్థ ల నిర్వాహకులకు కూడా దేశ రాజధాని చూసే చక్కటి అవకాశం కల్పించిన నెహ్రూ యువ కేంద్రం, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పర్యాటక శాఖ లకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## కంబాలదిన్నేదండు మారెమ్మతల్లి ఆలయ అభివృద్ధికి సహకరించాలి



**జమ్మలమడుగు మేజర్ న్యూస్:** వైయస్సార్ కడప జిల్లా నియోజవర్గ పరిధిలోని మైలవరం మండలం ఎం. కంబాలదిన్నెలో వెలసిన కలియుగ దైవం కంబాలదిన్నె మారెమ్మ తల్లి ఆలయ అభివృద్ధికి దాతలు సాగరించాలని ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ శ్రీమతి తుపాకుల పుల్లమ్మ పిలుపునిచ్చారు. ఈ దేవస్థానంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కమిటీకి సంబంధం లేకుండా కొంత మంది అస్మదీయులు భక్తాదుల నుండి కానుకలు తీసుకుంటున్నారని అయితే వాటిని ఆలయ చైర్మన్‌గా నాకుగానీ కమిటీ సభ్యులు గానీ తెలియజేయకుండానే సొంతానికి వాడుకుంటున్నారని కావునా చైర్మన్ కి గాని కమిటీ సభ్యులకి గాని తెలియకుండా భక్తాదులు ఎవరు కూడా కానుకలు ఇవ్వరాదని అట్ల ఇచ్చిన కానుకలు దేవస్థానానికి చెందడం లేదని దయచేసి భక్తాదులు ఎవరైనా సరే అమ్మవారికి కానుకలు సమర్పించాలంటే చైర్మన్గా నాకు గాని లేదా కమిటీ సభ్యులకి తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ శివ శంకర్, సెక్రెటరీ రామ చంద్రుడు, కమిటి సభ్యులు సుబ్బరాయుడు, ఒబులమ్మ, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ సిఐగా సురేష్ రెడ్డి బాధ్యతల స్వీకరణ




**పులివెందుల మేజర్ న్యూస్:** పులివెందుల ట్రాఫిక్ సిఐగా సురేష్ రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. సురేష్ రెడ్డి గతంలో పోరుమామిళ్ల మరియు కలకడ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహించి ఇటీవల నిర్వహించినటువంటి బదిలీల్లో భాగంగా పులివెందుల ట్రాఫిక్ సిఐ గా నియామకం కాబడ్డారు. ఈ సందర్భంగా సురేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించి ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు మరియు ప్రమాదాల నివారణకు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పలువురు సిబ్బంది నూతన సిఐ కి అభినందనలు తెలియజేశారు.

## రైలు క్రింద పడి ఆత్మహత్య చేసుకోబోతున్న యువ జంటను రక్షించిన పోలీసు సిబ్బందికి ఎస్.పి అభినందన

**కడప బ్యూరో, మేజర్‌న్యూస్:**కడప పోలీస్ సిబ్బందిని ప్రోత్సహించే క్రమంలో ఇటీవల ప్రతి వారం జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ ఐ.పి.ఎస్ అత్యుత్తమ పనితీరు కనబరచిన వారికి 'వీక్లీ బెస్ట్ పెర్ఫార్మన్స్ అవార్డు'ను అందచేస్తున్నారు. ఈ నేపథ్యంలో ముగ్గురు సిబ్బందిని ఎంపిక చేసి వీక్లీ బెస్ట్ పెర్ఫార్మన్స్ అవార్డు'లో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయం లో నగదు రివార్డు, ప్రశంసా పత్రాలను అందచేసి ప్రత్యేకంగా అభినందించారు. కడప వన్ టౌన్ పరిధిలో రైల్వే స్టేషన్ లో పట్టాలపై పడి ఆత్మహత్యా యత్నం చేసుకోబోతున్న రాయచోటికి చెందిన ఓ యువ జంటను సమయస్ఫూర్తితో వ్యవహరించి, కౌన్సిలింగ్ ఇచ్చి ఇటీవల పోలీసులు రక్షించారు. సమాచారం అందుకున్న తక్షణమే స్పందించి ఇద్దరి విలువైన ప్రాణాలను కాపాడి పోలీస్ శాఖ ప్రతిష్టను మరింత ఇనుమడింప చేసిన స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ ఏ.ప్రభు బ్లూ కోల్ట్ 3 హెడ్ కానిస్టేబుల్ ఆనంద్ స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు లను జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ అభినందించారు.

# అవినీతీ సీఎం జగన్ మోహన్ రెడ్డి మనకు అవసరమా?

### -బిజెపి ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి




**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్:** రాష్ట్రాన్ని సీఎం జగన్ అన్నమయ్య అప్పులు ఊబిలోకి నెట్టేసి 11 లక్షల కోట్లు రుణభారం ఆంధ్ర రాష్ట్ర ప్రజలపై ఉందని మోపడమే కాకుండా కేంద్రం నుంచి రాష్ట్రానికి వివిధ రకాల అభివృద్ధి పనులు ప్రాజెక్టులు కొరకు మంజూరైన నిధులు అన్నింటిని పనులు చేయకుండానే ఆ నిధులను తన జోబులు నింపుకుంటూ అభివృద్ధి పనులను అడుగడుగునా అడ్డుకుంటూ రూపాయలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి నిరోధకుడుగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మారాడని ఇలాంటి ముఖ్యమంత్రి మళ్ళీ మనకు అవసరమా! ఒకసారి ప్రజలందరూ ఒక్కసారి ఆలోచించాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రభుత్వం అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరిఅన్నారు వైకాపా ప్రభుత్వం సీఎం జగన్ పై ధ్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి పనుల పరిశీలనలో భాగంగా భాజపా సంవత్సరంలో చేపట్టిన జిల్లాల పర్యటనలో గురువారం రాజంపేటలో పర్యటించి కేంద్ర ప్రభుత్వ ఉన్నప్పుడు పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా రాజంపేట మండలం కేంద్ర బోయినపల్లి గ్రామాన్ని సందర్శించి అక్కడ ఉన్న చేనేత కార్మికుల మగ్గాలను 50% ఆట పరిశీలించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బోయినపల్లిలో మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి నేతన్నల నేస్తం అనే కార్యక్రమాన్ని పెట్టి దానికి అనేక రకాల నిబంధనలు జోడించి నేతన్నలకు సంక్షేమ పథకాలు విలువతాలను దక్కకుండా చేశారని, ఆరోపించారు. ఈ సందర్భంగా చేనేతలు తమకు కరెంటు బిల్లులు విపరీతంగా వస్తున్నాయని, విపరీతంగా ధరలు పెరగడంతో జీవనం చెప్పారు. చాలా కష్టంగా ఉందని పురందేశ్వరి దృష్టికి తీసుకువచ్చారు. స్పందించి రాష్ట్రంలో ఒక్క నేతలనే కాదు అన్ని వర్గాల ప్రజలను ఇప్పటికి ఈ ప్రభుత్వం వివిధ రకాలుగా ఇబ్బందులు పెడుతుందని చెప్పారు. తమ దృష్టికి ప్రజలందరూ వచ్చే ఎన్నికల్లో వైకాపాను చిత్తుచిత్తుగా ఓడిస్తే తప్ప రాష్ట్రం రాజంపేటకు బాగుపడదని చెప్పారు. అనంతరం అన్నమయ్య జిల్లా భాజపా అధ్యక్షులు ముందు సాయి లోకేష్ ఆధ్వర్యంలో బోయినపల్లి నుంచి ర్యాలీగా అన్నమాచార్య తర్వాత కాలేజ్ మున్నూరు ఆర్టీసీ బస్టాండు స్టేట్ బ్యాంకు మీదుగా ఆర్ అండ్ బి తయారుచేసి బంగ్లా వద్దకు చేరుకుని అక్కడ ఉన్న అల్లూరి సీతారామరాజు అంబేద్కర్ యువత విగ్రహాలకు పురందేశ్వరి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తిరిగి ఉన్న అక్కడి నుంచి సాయి లోకేష్ స్వగృహానికి చేరుకొని మీడియా సమావేశంలో ఈ సందర్భంగా పురందేశ్వరి మాట్లాడుతూ మా తండ్రి ఎన్టీ రామారావు తిరుపతి నుంచి రాజకీయ పార్టీని ప్రారంభించారని తాను కూడా జిల్లాల పర్యటనను తిరుపతి నుంచే ప్రారంభించి ఈరోజు రాజంపేటకు వచ్చానని తెలిపారు. రాజంపేట లో తనకు చాలా అవినాభా సంబంధం ఉ సూచించారు 0దని ఒకసారి రాజంపేట పార్లమెంటు కూడా తాను పోటీ చేశానని చెప్పారు. అందుకే మొదటగా రాజంపేట పర్యటనకు విచ్చేశానని తెలిపారు. వైకాపా పాలనలో రాజంపేటకు తీరని అన్యాయం జరిగిందని చెప్పారు. ఇక్కడ ఉన్న వైసిపి నాయకులు పాలకులు ఎమ్మెల్యే సొంత చిన్నాయన అయినటువంటి మేడ భాస్కర్ రెడ్డి ప్రజల తాగునీటి కోసం నందలూరుకు కేంద్ర ప్రభుత్వం అంశాలపై మంజూరు చేసిన నిధులను కూడా మింగేసారని ఆరోపించారు. ఇక ఎమ్మెల్యే అధ్యక్షులు ఎంపీ జడ్పీ చైర్మన్ విషయానికి వస్తే కేంద్రీయ విద్యాలయం కు స్థలం రాష్ట్ర ప్రధాన కేటాయించడంలో పూర్తిగా విఫలమయ్యారని భాజపా అన్నమయ్య జిల్లా రాష్ట్ర అధ్యక్షులు సాయి లోకేష్ కలెక్టర్ తో పోరాడి పాలి గ్రామం వద్ద 71/2 ఎకరాల స్థలాన్ని కేంద్రీయ విద్యాలయానికి మంజూరు చేయించారని చెప్పారు. జిల్లా ప్రధాన అధికారంలో ఉండి అభివృద్ధి చేయాల్సిన నాయకులు అభివృద్ధి పనులు జరగడం లేదు అన్నారు.జిల్లాలో రాయచోటి మదనపల్లె ప్రాంతాల్లోనీటి ఎద్దడి ఎక్కువగా తెలిపారు. ఇలాంటి సమయంలో గాలేరు నగరి హంద్రీనీవా ఇలాంటి పై పాలకులు శ్రద్ధ చూపకుండా ధనార్థనే ధ్యేయంగా ల్యాండ్, మైనింగ్ మాఫియాలను తన అనుచరులతో కొనసాగిస్తూ కోట్ల దోచుకుంటున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా భాజపా సాయి లోకేష్, మాజీ మంత్రివర్యులు ఆదినారాయణ రెడ్డి, బాజపా కార్యదర్శి బిట్ర వెంకట శివ నారాయణ జిల్లా ఇన్చార్జి చంద్రమౌళి. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతు గుంట రమేష్ నాయుడు, రాష్ట్ర కార్యదర్శి రమేష్ నాయుడు, మాజీ జాతీయ కౌన్సిల్ సభ్యులు నాగేశ్వరరావు, కార్యదర్శి వై సురేష్ రాజు, భాజాపా నాయకులు షబ్బీర్ అహ్మద్ రమణ, సంతల సురేష్ రఘురామిరెడ్డి సునీత నారాయణ, పాల్గొన్నారు.

## జగనన్న గృహాలను త్వరగా పూర్తి చెయ్యండి

### -మండల ప్రత్యేక అధికారి ఓబులేష్ నందన్

**దువ్వూరు, మేజర్ న్యూస్ :** మండలంలో జగనన్న పక్కా గృహాలను వెంటనే పూర్తి చేయాలని మండల సచివాలయ ఇంజనీర్ అసిస్టెంట్లకు, హౌసింగ్ అధికారులకు మండల ప్రత్యేక అధికారి ఓబులేష్ నందన్ తెలిపారు. గురువారము ఎంపీడీవో సభా భవనంలో జగనన్నప్ప గృహాలపై మండల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి ఓబులేష్ నందన్ ,తహసిల్దార్ రమాకుమారి, ఎంపీడీవో జగదీశ్వర్ రెడ్డి లు పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని జగనన్న కాలనీల్లోని పక్కా గృహాలను సత్వరమే పూర్తి చేయించాలని ఆ బాధ్యత మండల అధికారులు తీసుకోవాలని, జిల్లా ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు పూర్తి చేయించాలని కోరారు. జిల్లా కలెక్టర్ గృహ నిర్మాణాలపై సీరియస్‌గా ఉన్నారని ప్రతి ఒక్కపక్కా గృహం పూర్తి చేయించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కావున వెంటనే లబ్ధిదారుల వద్దకు వెళ్లి పక్కా గృహాలను పూర్తి చేయించాలని ప్రేరేపించాలని ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో, మండల హౌసింగ్ ఏఈ వై.శాంతి, మండలంలోని అన్ని శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.





## అభివృద్ధి పనులకు భూమి పూజ

**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్:** పట్టణాన్ని అత్యంత ఆధునీకరణతో సుందరీకరణంగా తీర్చిదిద్దాలన్నదే తన లక్ష్యమని ఆ దిశగా ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవడం జరుగుతోందని శాసనసభ్యులు రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. పట్టణంలోని 32వ వార్డు గాంధీరోడ్డులో 20 లక్షల రూపాయలతో సీసీ కాలువల నిర్మాణ పనులకు గురువారం ఉదయం మున్సివల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, వైస్ ఛైర్మన్ బంగారురెడ్డి భూమిపూజ జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు పట్టణంలో ప్రజలకు అవసరమైన మౌళిక వసతుల కల్పనకు ప్రాధాన్యత నిస్తున్నామన్నారు. ముఖ్యంగా తాగునీరు, విద్యుత్, రోడ్లు, డ్రైయినేజీ, విద్య, వైద్య, సౌకర్యాలతో పాటు రోడ్ల విస్తరణ లాంటి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. గడప గడపలో ఇచ్చిన హామీ మేరకు అన్ని వార్డుల్లో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులను దేవడుతున్నామన్నారు. 32వ వార్డులో రూ.9 కోట్లతో వనులను చేపట్టడం. జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కోనేటి సునంద, భూమి రెడ్డి వంశీధర్ రెడ్డి కమల్ భాష, మల్లికార్జునయాదవ్,మున్సిపల్ అధికారులు, వాలంటీర్లు, సచివాల సిబ్బంది వైసిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# దువ్వూరు మండల వాసికి వైయస్సార్ అచీవ్ మెంట్ అవార్డు

### – ముఖ్యమంత్రి గవర్నర్ చేతుల మీదుగా అవార్డు – పలువురు అభినందనలు



**దువ్వూరు ,మేజర్ న్యూస్:** దువ్వూరు మండల పరిధిలోని గుడిపాడు గ్రామానికి చెందిన డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డి కి వైయస్సార్ అచీవ్ మెంట్ అవార్డు ను ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి, రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా అందుకున్నారు. డాక్టర్ రామ సుబ్బారెడ్డి అంచలంచెలుగావైద్య వృత్తిలో ఎదిగిన ఆయన తన సేవలను విస్తరిస్తూ వచ్చారు. మానసిక వైద్యుడిగా రోగుల్లో అపోహలు తొలగించడమేగాక, బాణామతి నుంచి ప్రజలను చైతన్యం చేయడంలో వ్యవహరించారు. సార్క్ సైక్రియాట్రిక్ సమాఖ్యకు ఎన్నికైన తొలి తెలుగువాడిగా ఘనత సాధించారు. వైఎస్సార్ జిల్లా దువ్వూరు మండలం గుడిపాడులో జన్మించిన డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డి వైద్య రంగంలో సేవలందించినందుకు వైఎస్సార్ అచీవ్ మెంట్ అవార్డు బుధవారం అందుకున్నారు. విజయవాడలోజరిగిన కార్యక్ర మంలో గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్, సీఎం వైఎస్. జగన్మోహన్ రెడ్డి, ఈ పురస్కారం రామ సుబ్బారెడ్డికి అందజేశారు. దువ్వూరు మండలం గడిపాడులో నివా సముం టున్న పెద్దవీరా రెడ్డి, నందమ్మ దం పతులు కు మారుడు ఇళ్ల రామసుబ్బా రెడ్డి ప్రొద్దుటూరు మున్సిపల్ అనిబిసెంట్,కశెట్టి హై స్కూల్ ,యస్ సీఎన్ఆర్ కళాశాలలో చదువుకు న్నారు. కర్నూలు మెడికల్ కళాశాల నుంచి 1976లో ఎంబీబీఎస్ పట్టా అందుకున్నారు. వైద్యరంగంలో దేశంలోనే ప్రతిష్టాత్మకమైన బెంగళూరు నేష లైఫ్ టైం నల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెంటల్హెల్త్అండ్ న్యూరో సైన్సెస్ (నిమ్హాహాండ్స్) నుంచి మానసిక వైద్య శాస్త్రంలో ఎండీ డిగ్రీ, డీపీఎం డిగ్రీ తీసుకున్నారు. రాయవేలూరు క్రిస్టి యన్ మెడి కల్ కళాశాల, పాండిచ్చేరిలోని జిమ్మర్,బెంగళూరులోని నిమ్హా ండ్స్లో సైకియాట్రి స్టుగా గ్రామంలో పని చేశారు. అనేక ప్రాంతీయ, జాతీయ అంత ర్జాతీయ సమావేశాల్లో పాల్గొన్న ఆయన వివిధ పత్రికల్లో మానసిక సమస్యలపై వ్యాసాలు, కథలు, సమస్యలకు సమాధానాలు రాసి జబ్బులపై అపోహాలు తొలగించేందుకు ప్రయ త్నించారు. విజయవాడలో మానసిక వ్యా ధుల హాస్పిటల్ ప్రారంభించడమేగాక 2008లో దివంగత ముఖ్య మంత్రి వైఎస్. రాజశే ఖరరెడ్డి చేతుల మీదుగా తన ఆస్పత్రిలోనే తొలి డీఎన్బీ పోస్టు గ్రాడ్యుయేట్ మెడికల్ కోర్సుప్రారంభిం చారు. 2021లో డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్, 2022లో ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ సభ్యుడిగా పదవులు చేపట్టారు. కృష్ణా, గుంటూరు జిల్లాల జువైనల్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్గా ఈయనను నాలుగుసార్లుప్రభుత్వం నియ మించింది. బాణా మతి భయం ప్రబలంగా ఉన్న తెలంగాణ రాష్ట్రం లోని మెదక్, నల్గొండ, అదిలాబాద్, వరంగల్ జిల్లాల్లో పర్యటించి ప్రజల్లో చైతన్యం తెచ్చారు. 60 ఏళ్లు చరిత్ర కలిగిన ఇండియన్ సైక్రియాట్రిస్ట్ సొసైటీకి 2007లో జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికైన తొలి తెలుగు డాక్టర్గా రికార్డు సాధించారు. ఎనిమిది దేశాల మానసిక వైద్యులకు సంబంధించిన సార్క్ సైక్రియాట్రిక్ ఫెడరేషన్కు ఎన్నికైన తొలి ఇండి యన్ డాక్టర్గా చరిత్ర సృష్టించారు. డాక్టర్ రామ సుబ్బారెడ్డికి అవార్డు రావడంతో మండలంలోని పలువురు మేధావులు, రాజకీయ నాయకులు, బంధువులు అభినందనలు తెలిపారు.

# రౌడీ షీటర్లకు డిఎస్పి కౌన్సిలింగ్



**పులివెందుల మేజర్న్యూస్ :** పులివెందుల డిఎస్పి కార్యాలయంలో గురువారం రౌడీ షీటర్లకు డీఎస్పీ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో పులివెందుల నియోజక వర్గం పరిధిలో ఉన్నటువంటి సింహాద్రిపురం, లింగాల, తొండూరు,వేముల, పరిధిలో ఉన్నటువంటి రౌడీ షీటర్లకు డిఎస్పి వినోద్ కుమార్ ఆయా మండలాల ఎస్సైల ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రానున్న ఎన్నికలు దృష్టిలో ఉంచుకొని ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలలో పాల్గొనకుండా దూరంగాఉండాలని,సత్ప్రవర్తనతోమెలగాలని,వివిధ నేరాలలో రౌడీ షీటర్లుగా ఉన్నవారు ఎలాంటి నేరాలకు పాల్పడవద్దని, ఒకవేళ లా అండ్ ఆర్డర్ కు అంతరాయం ఏర్పడే విధంగా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపై పిడి యాక్ట్ నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం రౌడీషీటర్ల ఆధార్ కార్డులు ఫింగర్ ప్రింట్స్ పోలీస్ స్టేషన్ నందు పొందుపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో పులివెందుల సిఐ రాజు, ఎస్సై హుస్సేన్, సింహాద్రిపురం ఎస్సై రోషన్, లింగాల ఎస్సై రవికుమార్, తొండూరు ఎస్సై హనుమంతు ఇతర పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**వేంపల్లె మేజర్ న్యూస్:** శుక్రవారం ఉదయం 7.30 నుంచి 10.30 గంటల వరకు దాదాపు మూడు గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ డీఇఇ గురుమోహన్ రెడ్డి తెలిపారు. స్థానిక ఎన్టీఆర్ సర్కిల్ వద్ద టవర్ పని నిమిత్తం గండిరోడ్డు, ఇమామ్ నగర్, బిడాలమిట్ట, శ్రీరామనగర్, పుల్లయ్యతోట,రాజారెడ్డినగర్,చింతలమడుగుపల్లి,నేలవరంతాండా, బొల్ల గొండిచెరువుఆయా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని చెప్పారు. రైతులు, వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

# రంగనాయకుల పేటలో జగనన్న సురక్ష శిబిరం



**రైల్వేకోడూరు మేజర్న్యూస్:** గురువారం కోడూరు పట్టణంలో సచివాలయం 5 వ పరిధిలో రంగనాయకులపేట, శ్రీరాంనగర్, చింతనగర్,వాసులకు సాయిడిగ్రీ కళాశాల నందు నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమ శిబిరంలో ప్రభుత్వ విప్ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ సుకుమార్ రెడ్డి, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజా రెడ్డి,జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్ రాజు, బుడిగిశివయ్య,ఉపసర్పంచ్తోటశివసాయి,జడ్పీటీసీపాలెం కోట రత్నమ్మ, పట్టణ అధ్యక్షుడుసిహెచ్రమేష్,ఎంపీటీసీఆంజనేయులు,రౌఫ్, రత్తయ్య, ఈఓపిర్డీ నాగార్జున, సచివాలయ సిబ్బంది, వైద్య అధికారులు, పాల్గొన్నారు.

# పురందేశ్వరిని కలిసిన జనసేన మలిశెట్టి వెంకటరమణ

**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాజంపేట జనసేన పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ మలిశెట్టి వెంకటరమణ రాజంపేటకు వచ్చినటువంటి బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించడం జరిగినది. ఈ సందర్భంగా మలిశెట్టి వెంకటరమణ మాట్లాడుతూ రాజంపేట నియోజకవర్గనికి ,రాజంపేట పార్లమెంటుకు జరిగిన అన్యాయాన్ని వివరించడం జరిగింది. రాజంపేటలో సరైన డయాలసిస్ సెంటర్ లేక నెలకు 30 మంది చనిపోతున్నారని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా గవర్నమెంట్ హాస్పిటల్ లో ఎమర్జెన్సీ వార్డు లేక ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా అన్నమయ్య డ్యాం తెగిపోయి ఎంతోమంది పేదవారు ఈరోజుకి కూడా తాత్కాలిక షెడ్లలో ఉంటూ దుర్భర జీవితం గడుపుతున్నారని తెలియజేశారు. పురందేశ్వరి గారిని రాజంపేట సమస్యలను ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్లి అన్నమయ్య డ్యాం వరద బాధితులకు న్యాయం చేయాలని మలిశెట్టి వెంకటరమణ కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర చేనేత కార్యదర్శి రాటాల రామయ్య, జనసేన నాయకులు భాస్కర పంతులు, ఆచారి, కిషోర్, చౌడయ్య, జనసేన వీర మహిళ జడ్డ శిరీష. తదితరులు పాల్గొన్నారు.



# తులసిరెడ్డిని కలిసిన ఫోమా కమిటీ సభ్యులు

### – వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ముస్లింలకు లోక్సభ, అసెంబ్లీ స్థానాలు కేటాయించాలని వినతిపత్రం
### – లౌకికవాదాన్ని పరిరక్షించగలేది..కాంగ్రెస్ పార్టీ ఒక్కటే



తులసిరెడ్డికి వినతిపత్రం సమర్పిస్తున్న ఫోమా కమిటీ సభ్యులు

**వేంపల్లె మేజర్ న్యూస్:** కర్నూలుకు చెందిన ఫెడరేషన్ ఆఫ్ ముస్లిమ్స్ అసోసియేషన్(ఫోమా)కమిటీ సభ్యులు ఏపిసిసి మీడియా ఛైర్మన్, మాజీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డిని కలిశారు. గురువారం స్థానిక ఆయన నివాస గృహంలో కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఒక్కటే లౌకిక వాదాన్ని పరిరక్షించగలదని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వచ్చే సార్వత్రిక ఎన్ని కల్లో 4 లోక్సభ స్థానాలు, 15 అసెంబ్లీ స్థానాలు ముస్లిం అభ్యర్థులకు కేటా యించాలని తులసిరెడ్డిని కోరారు. అందుకు స్పందించిన ఆయన తప్పకు ండా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకుని పోతానని హామీ ఇచ్చారు. తులసిరెడ్డినికలిసినవారిలోఫోమా కమిటీ అధ్యక్షుడు హమీద్, అన్వర్ బాషా, మహమ్మద్ పాషా, అమీర్, సయ్యద్ ఖాజా, లతీఫ్, జమీర్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి వెయ్యి కోట్ల ఏనుగుల బలం భారత్ జోడో యాత్ర

**రాయచోటి, మేజర్ న్యూస్:** అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జూడో యాత్రతో కాంగ్రెస్ పార్టీకి నూరుకోట్ల ఏనుగుల బలం వచ్చిందని డీసీసీ అధ్యక్షుడు షేక్ అల్లాబకష్ అన్నాడు.గురువారం పట్టణంలోని డిసిసి కార్యాలయంలో గాలివీడు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ షాజహాన్ ఆధ్వర్యంలో, కొత్తగా పదవి బాధ్యతలు చేపట్టిన డిసిసి అధ్యక్షుడికి ఘనంగా సన్మానించారు. అల్లాబకష్ మాట్లాడుతూ సన్మానాలు, సత్కారాలు ముఖ్యం కాదని, ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేస్తూ కేంద్రంలోని బిజెపిని గద్దె దించే వరకుకార్యకర్తలుఅందరూపోరాటంసాగించాలనిఆయనకోరారు. ఈ కార్యక్ర మంలోజిలాన్,మహబూబ్బాష,వెంకటరమణ,బయారెడ్డి,రెడ్డి పులి శ్రీనివాసులు శామ్రాజ్,వీరశేఖర్రెడ్డి, రఫీ, బికారీ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



సన్మాన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

# సచివాలయ వాలంటీర్ల సేవలు అమోహం



**పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ :** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో సచివాలయ వాలంటీర్లు సేవలు చేస్తున్న పనితీరు అమోహం అని మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం వైయస్ మనోహర్ రెడ్డి చైర్మన్ వరప్రసాద్ ఏపీ సివిల్ సప్లైస్ డైరెక్టర్లు రాజీవ్ నగర్ కాలనీలో నిర్వహిస్తున్నటువంటి గడపగడప కార్యక్రమంలో రాజీవ్ నగర్ సచివా లయంలో వాలంటీర్ల విధులు నిర్వహిస్తు న్నటువంటి కే.రాధిక ఎం ఆదిలక్ష్మి,జి హరుణ్ లు తమ వార్డు పరిధిలో ప్రజలతో మమేకమై ప్రభుత్వ పథకాలు ప్రజలకు తెలియజేస్తూ తమ విధులను సక్రమంగా నిర్వహిస్తున్నటువంటి నేపథ్యంలో పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, చైర్మన్ వరప్రసాద్ లు అభినంద నలతో ప్రోత్సహించి, ప్రజలకు అవసరమయ్యే విషయాలపట్ల పనిచేయాలని బెస్ట్ పర్ఫామెన్స్ గా వారికి పెన్నులు బహుమతులుగా అందజేయడం జరిగింది. ఈసందర్భంగా సచివాల య వాలంటీర్లు ప్రజలకు ప్రభుత్వ పథకాలు అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి అందజేసే విధంగా ఇదే ఉత్సాహంతో పని చేస్తామనిమనోహర్రెడ్డికికృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి,కౌన్సిలర్పార్నపల్లికిషోర్, పురు షోత్తం డేనియల్, కోఆప్షన్ చంద్రమౌళి, జే సి ఎస్ ఇంచార్జ్ చంద్రమౌళి, వైకాపా నాయకులు సంపత్, శ్రీరాములు, సిద్దయ్య, కులయప్ప తోటమ్ శెట్టి హరి, రాజీవ్ నగర్ సచివాలయ అడ్మిన్, అనురాధ, వెల్ఫేర్,రాజగోపాల్,ఆమెనిటీస్మహేష్, శానిటేషన్ గౌసు,డేటాప్రాసెసర్రజిని,మహిళా పోలీస్ హరిణి, వార్డ్ ప్లానింగ్ ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు కేసులు, నిరాధార ఆరోపణలు జగన్ నైజం..

## మీరు మద్యంలో దోచుకుంటూ బాబుపై కేసా..? – టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** అడ్డగోలుగా కేసులు, తప్పుడు ఆరోపణలు చేయడం తప్ప జగన్ రెడ్డి సాధించిందేమీ లేదని మాజీ ఎమ్మెల్సీ, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు మీడియా సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పై ధ్వజ మెత్తారు. మద్యం టెండర్లలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు తప్పు చేశాడని కేసులు బనాయిం చేందుకు చేసిన వైయస్ జగన్మోహన్ రెడ్డి తీరుపై గురువారం నాడు రాజంపేట పట్టణంలోని నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో బత్యాల పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బత్యాల మాట్లాడుతూ రూపాయి అవినీతి నిరూపించకుండా స్కిల్ డెవలప్మెంట్ కేసులో చంద్రబాబు ని అక్రమంగా అరెస్టు చేశా రని, జైల్లో పెట్టి పైశాచిక ఆనందం పొందుతూ ఫైబర్ గ్రిడ్, ఇన్నర్ రింగ్ రోడ్డు, అంగళ్లు ఘటనల పైన కేసు పెట్టి వేధించేందుకు ప్రయత్నించారని అన్నారు. చివరికి బాబు కి బెయిల్ తథ్యమని తెలియడంతో అప్పటి కప్పుడు మద్యం టెండర్లలో ఏదో జరిగిపోయిం దంటూ కేసు పెట్టారని, నిరాధారమైన ఆ కేసు నిలబడదని అన్నారు. జీవోలు ఇచ్చిన అజయ్ కల్లాం రెడ్డిని జగన్ రెడ్డి ఇంతవరకు కనీసం విచారణ చేపట్టలేదని అన్నారు. నాలుగేళ్లలో కల్తీ మద్యం అమ్మకాలతో రూ. 24 వేల కోట్లు దిగమింగావ్ జగన్ రెడ్డి నీకు సిగ్గుగా లేదా టిడిపి ప్రభుత్వం పై చంద్రబాబుపై నిందలేస్తూ మద్యం దోపిడీని ప్రజలకు తెలియకుండా చేయాలని ప్రయత్నిస్తున్నాడని తెలిపారు. ఫ్రీ విలేజ్ ఫీజు తగ్గించారనే ఆరోపణ పచ్చి అబద్ధమని తెలిపారు. విస్తరిల ఏర్పాటు వాటి అనుమతులకు సంబ ంధించి నాటి టీడీపీ ప్రభుత్వం ఐఏఎస్ అధికా రులు, రిటైర్డ్ చీఫ్ జస్టిస్ లు, చార్టెడ్ అకౌంటెంట్ కమిటీ సూచనల ప్రకారమే వ్యవహరించిందని వివరి ంచారు. కల్తీ మద్యం అమ్ముతూ జగన్ రెడ్డి దాదాపు 40 లక్షల మంది ఆరోగ్యాన్ని పాడు చేశాడని, 30 వేల మంది బలైపోవడానికి కారణమయ్యారని అన్నారు. జగన్ రెడ్డి తన దోపిడీ కోసం తీసుకొచ్చిన నూతన మద్యం విధానం వల్ల ప్రభుత్వ ఖజానాకు ఎలాంటి ఆదాయం లేకపోయినా తాడేపల్లి ప్యాలెస్ కు మాత్రం వేల కోట్లు చేరుతున్నాయని ఆరోపించారు. అధికారం లోకి వస్తే మధ్యాన్ని పూర్తిగా నిషేధిస్తామని ఫైవ్ స్టార్ హెూటళ్లకు మాత్రమే పరిమితం చేస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చిన జగన్ రెడ్డి మద్యం టెండర్లలో చంద్రబాబుపై బురద చల్లడం హాస్యాస్పదమని, పైశాచికత్వానికి నిదర్శనమని తెలియజేశారు. నిరాధారమైన తప్పుడు కేసులతో బాబును ఏమీ చేయలేరని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండలఅధ్యక్షులుగన్నే సుబ్బ నరసయ్య నాయుడు మైనార్టీ నాయకులు అబుకర్, సీనియర్ నాయ కుడు కొండయ్య నాయుడు పలువురు టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 9వ వార్డులో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం

## – ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే నవాజ్ బాషా



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** పట్టణ పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం విస్తృతంగా జరుగుతుంది. ఇందులో భాగంగా గురువారం 9వ వార్డు పరిధిలో కౌన్సిలర్ పాల్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మదనపల్లి ఎమ్మెల్యే నవాజ్ బాషా హాజరయ్యారు. ముందుగా ఎమ్మెల్యేకి కౌన్సిలర్ పాల్ చంద్రశేఖర్,వైకాపా నాయకులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నవాజ్ బాషా మాట్లాడుతూ ప్రజలకు ఏమి అవసరమో వాటిని గుర్తించి అందుకు అనుగుణంగా ముఖ్యమంత్రి జగన్ కార్యక్రమాలను తీసుకొస్తున్నాం న్నారు. గతంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని తీసుకొచ్చి ప్రజలకు అవసరమైన 11 రకాల ధృపత్రాలను ఉచితంగా అందజేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం వివిధ రకాల జబ్బులతో బాధపడుతున్న ప్రజలకు జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ఇంటి దగ్గరికి వైద్యులను పంపించి వైద్య పరీక్షలు నిర్వహించి,మందులను అంద జేయడం జరుగు తోందన్నారు. ప్రజలకు మంచి చేస్తున్న ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డిని మరోసారి ఆశీర్వదిం చాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం మున్సిపల్ వైస్ చైర్మన్ జింక వెంకటా చలపతి మాట్లాడుతూ వైకాపా అధికారంలోకి వచ్చిన అనంతరం రెండేళ్లపాటు కరోనా మహమ్మారి ప్రపంచాన్ని అతలాకుతలం చేసిందన్నారు. అయితే ఎన్ని కష్టాలు ఉన్న సంక్షేమ పథకాలను సకాలంలో అందజేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని కొనియాడారు. అదేవిధంగా మదనపల్లి ప్రజల యోగక్షేమాలను ఎమ్మెల్యే నవాజ్ బాషా ప్రత్యక్షంగా పర్యవేక్షించార న్నారు. నిస్వార్థమైన సేవలు అందజేస్తున్న ఎమ్మెల్యే నవాజ్ బాషాకు ప్రజలు మరోసారి అండగా నిలవా లన్నారు. చివరగా కౌన్సి లర్ పాల్ చంద్రశేఖర్ మాట్లాడుతూ గ్రామ,వార్డు సచివాలయాలను ఏర్పా టుచేసి ప్రజలకు అవసరమైన ప్రభుత్వ సేవలను సులభంగా అందజేస్తు న్నార న్నారు. సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు నేరుగా వారి ఖాతాల్లోకి నగదు వేస్తున్న ఏకైక నాయకుడు సీఎం జగన్ అన్నారు. ఇక ఎమ్మెల్యే నవాజ్ బాషా సహకారంతో వార్డును అన్నివిధాల అభివృద్ధి చేయడం జరిగిం దన్నారు. వార్డులో మౌలిక సదుపాయాలు కల్ప నకు ఎమ్మెల్యే తగినన్ని నిధులు మంజూరు చేశా రని కొనియా డారు. వార్డు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కా రానికి ప్రత్యేక చొరవ చూపుతున్నామని వెల్లడిం చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రమీల,డిఈ శిరీషా,కౌన్సిలర్లు శ్రీనివాసులు, సుగుణ ఆంజనేయులు,జెసిఎస్ ఇంచార్జ్ బావాజాన్,మున్సిపల్ కోఆప్షన్ నెంబర్ శారదా రెడ్డి,వైఎస్ఆర్సిపి కార్మిక విభాగం నాయకులు షరీఫ్ మరియు వైఎస్ఆర్సిపి నాయకులు రఫీక్ ఆహమ్మద్,8వ వార్డు ఇంచార్జ్ పసుపుపొడి రవి,వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# షాజహాన్ బాషా నేతృత్వంలో నేడు ఉచిత మెగా వైద్యశిబిరం

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** మాజీ ఎమ్మెల్యే,మదనపల్లి నియోజకవర్గం టిడిపి నాయకులు షాజహాన్ బాషా నేతృత్వంలో నేడే (శుక్రవారం) ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు ఆపార్టీ నాయకులు పేర్కొన్నారు. షాజహాన్ బాషా ఆదేశాల మేరకు స్థానిక బెంగళూరు బస్టాండ్ తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలు స్వామినా గూర్ వలి,నవీన్ చౌదరి,బాలమాలి శేఖర్, నాగమణిలు మాట్లాడుతూ మదన పల్లి పట్టణంలోని అమ్మ ఆసుపత్రి ఆధ్వర్యంలో శేష్ మహల్ వెనుక చలపతి డాక్టర్ ఇళ్లు సమీపంలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకుగుండెజబ్బులు,బీపి,షుగర్,థైరాయిడ్‌దీర్ఘకాలికవ్యాధులతో బాధ పడు తున్న ప్రజలకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేయడం జరుగుతుందన్నారు. ప్రముఖవైద్యులు డాక్టర్ ఎం.సి.సందీప్,డాక్టర్ ఇ.అంకితా రెడ్డి,డాక్టర్ ఇ.జాన్ ఇసాక్,డాక్టర్ మనోహర్ కుమార్లు పాల్గొంటార న్నారు. ఈ అవకాశాన్నిపట్టణప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు.



# వైఎస్సార్ కాలనీ వాసుల దాహార్తిని తీర్చండి



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ప్రతి గుమ్మానికి జనంలోకి జనసేన కార్యక్రమంలో భాగంగా బుధవారం మదనపల్లి మండలం కోళ్లబైలు పంచాయతీ వైఎస్ఆర్ కాలనీలో నిర్వహించిన సందర్భంలో వైఎస్ఆర్ కాలనీ ప్రజలు (నల్లగుట్టవార)లో గత 30 రోజుల నుండి త్రాగునీరు బోరు చెడిపోయిందని జనసేన పార్టీ రాయలసీమ కో–కన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరి దృష్టికి తీసుకురావడం జరిగింది. దీంతో గురువారం ఎంపీడీఓ భాను ప్రసాద్ కి జనసేన పార్టీ రాయలసీమ కో–కన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరి ఆధ్వర్యంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాల శివరాం వైఎస్ఆర్ కాలనీ ప్రజలతో కలసి వైయస్ఆర్ కాలనీలో త్రాగునీరు, రోడ్లు, వీధిదీపాలు గురించి వినతిపత్రం అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా గంగారపు రాందాస్ చౌదరి మాట్లాడుతూ ఎంపీడీఓ సానుకూలంగా స్పంది ంచడం జరిగిందనీ,ఎంపీడీఓ కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. అధికా రులు త్వరగా స్పందించి కాలనీ వాసుల నీటి దాహర్తి తీర్చకపోతే జనసేన పార్టీ తరపున పెద్దఎత్తున అందోళన కార్యక్రమాలు చేస్తామని అన్నారు.

# మిట్స్ కళాశాలలో ఘనంగా ఐఈఈఈ ఇంజనీర్స్ డే



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపంలో గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు ఐఈఈఈ (ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీర్స్) డేను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రొఫెసర్ బసాబి చక్రబర్తి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం,ఐఈఈఈ సెక్షన్లు,స్టూడెంట్ బ్రాంచ్‌లు, అఫినిటీ గ్రూపులు మరియు సొసైటీ చాప్టర్ల నుండి ఐఈఈఈ సభ్యులు ఈ దినోత్సవాన్ని జరుపుకోవడానికి చేతులు కలుపుతారని,ప్రపంచవ్యాప్తం గా ఇంజనీర్లు తమ సాంకేతిక ఆలోచనలను పంచుకోవడానికి సమావేశ మైనప్పుడు వారికి ఉన్న ఈ ఆలోచనలే నూతన పరిశోధనలకు నాంది అవుతాయని ఆమె అన్నారు. మనం ఒక్కసారి అందరూ మనకు ఇష్టమైన ఇంటర్నెట్,వైఫై బ్లూటూత్ యాక్సెస్ చేయలేని ప్రపంచాన్ని ఊహించండి,అది చాలా కష్టం. అదేవిధంగా మనకు పరిశోధనలో నాణ్యత ప్రమాణాలు లేని పరిశోధనలు కూడా మనం చూడలేమని,ప్రపంచంలో రానురాను నాణ్యతతో కూడని పరిశోదనలు మనం చూడలేమన్నారు. ప్రతి ఒక్కరు ఐఈఈఈ మెంబర్ షిప్ ప్రతి ఒక్క విద్యార్థి తీసుకోవాలన్నారు. ఎలక్ట్రికల్ ఇంజనీ రింగ్,కంప్యూటర్ సైన్స్ మరియు ఎలక్ట్రానిక్స్ టెక్నికల్ సాహిత్యం యొక్క అతిపెద్ద లైబ్రరీగా ఐఈఈఈని చెపకోవచ్చునని ఆమె అన్నారు. ఇందులో భాగంగా విద్యార్థులకు నిర్వహించిన పోస్టర్ ప్రెసెంటేషన్,టెక్నికల్ క్విజ్,వర్క్ షాప్ వంటి మొదలైన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రశంస పత్రము మరియు జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఐఈఈఈ కో–ఆర్డినేటర్ సి.కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పాల దిగుబడిని పెంపొందించుకోవాలి

## పశు సంవర్ధకశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కే. లక్ష్మీదేవి



**సిద్దవటం మేజర్ న్యూస్ :** రైతులు పాల దిగుబడిని పెంపొందించుకోవాలని పశు సంవర్ధకశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కే. లక్ష్మీదేవి తెలిపారు. సిద్దవటం మండలంలోని మాచుపల్లి పశు వైద్యశాల సబ్ సెంటర్ ను గురువారం ఆమె అకస్మికంగా తనిఖీ చేశారు. అలాగే టక్కోలులో పశు విజ్ఞాన బడి కార్యక్రమాన్ని నిర్వహించి పాడి రైతులకు పాల దిగుబడిపై మెళుకువలు, సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పశువులు ఎదకు వచ్చినప్పుడు ఎలా గుర్తించాలో సూచనలిచ్చామన్నారు. అలాగే వ్యాక్సినేషన్, దూడలకు నట్టల నివారణపై అవగాహన కల్పించామన్నారు. త్వరలో రాష్ట్ర ప్రభుత్వంపశుఆరోగ్యసురక్ష కార్యక్రమం నిర్వహించే యోచనలో ఉందని పాడి రైతులుఅవకాశాన్నిసద్వినియోగంచేసుకోవాలన్నారు. మాచుపల్లిపశు వైద్యాధి కారిణిశ్వేత,పశువైద్యసహాయకురాలు ఉమ, పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# రాజంపేట రూరల్ సీఐగా మంజునాథ రెడ్డి బాధ్యతలు



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లారాజంపేట రూరల్ సీఐగా శుక్రవారం బాధ్యతలు చేపట్టిన మంజు నాథ రెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ శాంతిభద్రతలకు ఏవరు అయినా విఘాతం కలిగిస్తేఅలాంటివారిమీద చర్యలు తప్పవని ప్రజలు అందరికి అందుబాటులో ఉంటూ వారికి ఏ సమస్య వచ్చిన పరిష్కరించడం జరుగుతుంది అన్నారు. సిఐ మంజునాథ రెడ్డికి ఘన స్వాగతం పలికిన మన్నూరు ఎస్ఐ భక్తవత్సలం, సిబ్బంది. పాల్గొన్నారు

## కరువు మండలాలపై కనికరం లేని సీఎం




**జమ్మలమడుగు మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వ 103 కరువు మండలాలు ప్రకటిస్తే కడప జిల్లాలో ఒక్క కరువు మండలం కూడా ప్రకటించకపోవడం చాలా దుర్మార్గమని సీపీఎం జమ్మలమడుగు కార్యదర్శి వీరనాల. శివ నారాయణ తెలిపారు. గురువారం నాడు స్థానిక ఎన్జీఓ కార్యాలయం నందు విలేఖరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 36 మండలాలలో ఖరీఫ్ సీజన్ ముగిసేనాటికి తీవ్ర వర్షా బావ పరిస్థితులు నెలకొన్నాయని వేసిన పంటలు నిలువునా ఎండిపోతున్నాయని జిల్లా ప్రజా ప్రతినిధులు ఉన్నతాధికారులు స్పందించి కరువు మండలాలను ప్రకటించే విధంగా రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని ఆయన డిమాండ్ చేశారు. వర్షా బావ విపత్తుతో వేసిన పంటలు ఎండు దశకు చేరుకున్నాయని సన్న ,చిన్న కారు ,మధ్యతరగతి రైతులు, కౌలు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ప్రభుత్వం తక్షణమే క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని అంచనా వేసి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఇప్పుడు రవి సీజన్ ప్రారంభమైందని ఈ సీజన్ లో కూడా ఇప్పటివరకు వర్షమే కురవలేదని పంట పొలాలన్నీ బిల్లుగా ఉన్నాయని బీడు భూములుగా ఉన్నాయని రబీ సీజనకు రైతులు విత్తనాలు వేసేందుకు సిద్ధంగా ఉన్నా కూడా చినుకులు పడలేదని ఆయన తెలిపారు. కరువు కోరల్లో కడప జిల్లా చిక్కుకున్నదని రైతులకు భరోసా ఇచ్చే విధంగా జిల్లా ప్రజా ప్రతినిధులు ఉన్నతాధికారులు గ్రామాలలో పర్యటించాలని ఆయన కోరారు. ఎండిపోయిన పంటలకు తక్షణమే ఈ క్రాప్ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లాలో వలసల నివారణకు కరువు సహాయక చర్యలు చేపట్టాలని ఆయన తెలిపారు. పంట నష్టపోయిన రైతాంగానికి పూర్తి నష్టపరిహారం చెల్లించాలని, మరల పంట వేసుకునేందుకు ఆర్థిక సహాయం అందించాలని ఆయన కోరారు. కరువు కోరల్లో చిక్కిన రైతాంగాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కరువు సహాయక చర్యలు , కరువు మండలాలు ప్రకటించకపోతే రానున్న కాలంలో సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలకు శ్రీకారం చుడతామని ఆయన హెచ్చరించారు. ఈ ఎల్లయ్య,హుస్సేన్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# ప్రతికార్యకర్త జన సైనికులై వైసిపికి బుద్ధి చెప్పండి

### -రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ ముక్రం చాన్



**పుల్లంపేట మేజర్ న్యూస్:** మండలంలో ప్రతి కార్యకర్త జన సైనికులై తమ విశ్వరూపం చూపి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని రాజంపేట జనసేనపార్లమెంటు ఇన్చార్జి మరియు జనసేన రాష్ట్ర కార్యదర్శి ముకరం చాన్ అన్నారు. ఆయన గురువారం జిల్లా జనసేన కోఆర్డినేషన్ కమిటీ మెంబర్ సింగమాల రామ్మూర్తి ఆధ్వర్యంలో పుల్లంపేట మండలంలో జనసేన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీని జనసైనికులు బలోపేతంచేసి దుష్టప్రభుత్వంతో పోరాడి అంతమోందించాలన్నారు. జనసేన పార్టీకి బలమైన కార్యకర్తలు ఉన్నారని పవన్ కళ్యాణ్ సారధ్యంలో చంద్రబాబు అనుభవంతో ఈ రాక్షసపాలన గద్దె దింపుతామన్నారు .రాష్ట్రాన్ని వెలుగులోనికి తీసుకొస్తామని 2024లో కేవలం 15 స్థానాలకు వైసీపీ పార్టీని పరిమితం చేస్తామన్నారు మండలం 20 సంవత్సరాలుగా కుటుంబ పరిపాలన లోనలిగిపోతోందని తాను ఎంపీటీసీగా మండల కో ఆప్షన్ నెంబర్గా కూడా పనిచేశానని మండలంలో చాలాఅభివృద్ధి పనులు చేశానన్నారు. రాజంపేట జనసేన ఇన్చార్జి మలిశెట్టి వెంకటరమణ మాట్లాడుతూ కార్యకర్తలు పార్టీని బలోపేతం చేయాలని బలోపేతం చేసి ప్రజలకు తీసుకెళ్లాలని అన్నారు రాజోలు నుండి రాజంపేట వరకు జనసేన పార్టీ దీపం వెలిగిస్తుందని పవన్ కళ్యాణ్ అన్నారని దీన్ని బట్టి మన రాజంపేట లో జనసేన పార్టీ అంత బలంగా ఉందని అన్నారు. ఎవరికి సీట్ ఇచ్చిన ప్రతి ఒక్కరూ కష్టపడి గెలిపించాలన్నారు. రాజంపేట నియోజకవర్గ జనసేన నాయకులు ఎం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి కార్యకర్త పార్టీకి ఊపిరి వెన్నెముక లాంటి వారిని కష్టపడి పనిచేసి పార్టీని అధికారంలోకి తీసుకురావాలన్నారు. జిల్లా జనసేన కోఆర్డినేషన్ కమిటీ మెంబర్ సిగమాల రామ్మూర్తి మాట్లాడుతూ ప్రతి కార్యకర్త పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లి బలోపేతం చేసి ప్రతీ ఓటర్ను బూతు దగ్గరికి తీసుకొచ్చి ఓటును వేసే విధంగా కృషిచేసి తద్వారా రాక్షసపాలను అంతమందించేందుకు కంకణం కట్టుకున్నామని అన్నారు తెలుగుదేశం పార్టీని సమన్వయం చేసుకొని ఆ పార్టీ కార్యకర్తలతో సహకారంతో సహకారంతో ముందుకు వెళ్తామన్నారు ఈ కార్యక్రమంలో జనసేన మండల ముఖ్య నాయకులు వర్ధన్న గారి ప్రసాదు ,రాజంపేట నియోజకవర్గ నాయకులు భాస్కర్ పంతులు, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు కరుణాకర్ రాజు,కత్తి సుబ్బరాయుడు,రైల్వే కోడూరు జనసేన నాయకులు ముత్యాల కిషోర్,ఉత్తరాది శివకుమార్ రెడ్డి, ప్రసాద్, నగిరిపాటి మహేష్, పుల్లంపేట తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆరెసుధాకర్ నాయుడు , తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంటరీ పార్టీ అధికార ప్రతినిధి కటికం సునిత సుమారు 200 మంది కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రజలకు కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటా : మాజీ ఎమ్మెల్సీ బత్యాల

**పుల్లంపేట మేజర్ న్యూస్:** పుల్లంపేట మండలంలోని ప్రతి కార్యకర్తకు ప్రజలకు అనునిత్యం అండగా ఉండి వారి సమస్యలను పరిష్కరించి వారికి న్యాయం చేస్తానని మాజీ ఎమ్మెల్సీ భత్యాలు చెంగల్ రాయుడు అన్నారు ఆయన గురువారం పుల్లంపేటమండలంలో జనసేన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించడానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు .ప్రజల నుండి ఓట్లు ఊరికే రావని ప్రజల కష్టాలను తెలుసుకొని అవి పరిష్కరించి వారితో మనం మమేకమైనప్పుడే వారు మనకు ఓట్ల రూపంలో మనకు మేలు చేస్తారని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఇందుకు అకుంఠిత దీక్ష పట్టుదల కృషి చేయాలని నిరంతరము ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలు తెలుసుకుంటూ ఉండాలన్నారు. తాను గతంలో అనేక ఒడిదులు ఎదుర్కొన్నానని సుమారు పది సంవత్సరాలు ఎమ్మెల్సీగా బాధ్యతలు నిర్వహించి 110 గ్రామాల బలహీన వర్గాలకు పక్కా గృహాలు సిమెంట్ రోడ్లు వేయించి వారి సమస్యలను చాలా వరకు పరిష్కరించానని తాను ఈనాటి ఈ విజయానికి కారణం ప్రజల సమస్యలను పరిష్కరించడమే ముఖ్య కారణం అన్నారు. జనసేన పార్టీ కార్యకర్తలు కార్యకర్తలతో తాను మమేకమవుతానని జనసేన తెలుగుదేశం పార్టీ ఇరువురు కలిసి పోరాడితే 2024లో పూర్తిగా విజయం సాధిస్తామని ఆయన అన్నారు.పార్టీ కార్యకర్తలు అందరూ అకుంఠిత దీక్షతో పోరాడాలని అప్పుడే మనకు విజయం సొంతం అవుతుందన్నారుమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు ,తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.




## టపాసులను కాల్చేటప్పుడు కనీస జాగ్రత్తలు పాటించాలి

### - అగ్నిమాపక అధికారి ఎస్ మస్తాన్

**పీలేరు మేజర్ న్యూస్:** ఈనెల 12వ తేదీన దేశవ్యాప్తంగా దీపావళి పండుగ రానుంది ఈ పండుగ నాడు టపాసాలు కాల్చేటప్పుడు జాగ్రత్తలు వహించని కారణంగా ప్రమాదాలు జరుగుతున్నాయని పీలేరు అగ్నిమాపక అధికారి షేక్ మస్తాన్ గురువారం తెలిపారు ఇందులో భాగంగా ప్రతి సంవత్సరం పీలేరు మార్కెట్ యార్డ్ ఆవరణంలో దుకాణాల సముదాయంలో వ్యాపారస్తులు టపాసుల వ్యాపారం చేస్తున్నారు వీరు ప్రతి దుకాణం వద్ద ఇసుక ఉన్న బకెట్లు మీరు నింపిన డ్రమ్ములు దుకాణాల ఎదుట పెట్టుకోవాలి గృహ యజమానులు టపాసాలు కొనుగోలు చేసి వేడిగా ఉండే ప్రదేశాలలో ఉంచరాదు టపాసులు కాల్చేటప్పుడు పుడువాటి సాగ్రమాణి కడ్డీని ఉపయోగించాలి చిన్నపిల్లలు టపాసా లు కాల్చేటప్పుడు తల్లిదండ్రులు పర్యవేక్షణలో కాల్చాలి. దుస్తులు బిగుసుగా ఉన్న నూలు దుస్తులను ధరించాలని, టెలికాటం పాలిస్టర్ వంటి బట్టలు ధరించరాదని, మహిళలు టపాకాయలు కాల్చేటప్పుడు చీరకొంగులను నడుముకు బిగించుకోవాలి. తారాజువ్వలు గడ్డివాములు గుడిసెలు ఉన్నచోట కాల్చరాదు, టపాసాషాలు షాపులు వద్ద కూడా టపాసాలు కాల్చరాదని, ప్రమాదాల నివారణనిమిత్తం చరవాణి 9963 736587కు ఫోన్ చేయాలని అగ్నిమాపక అధికారి షేక్ మస్తాన్ తెలిపారు.



**సూర్య**

**పాఠకులకు విజ్ఞప్తి**

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే...

**ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య**

వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు

8074010854,9885404140

చిత్తూరు, తిరుపతి జిల్లాలు

7672042522

ఈ నెంబర్లకు సంప్రదించండి

# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**

కడప నియోజకవర్గంలో
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
జమ్మలమడుగు నియోజకవర్గంలో
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

ప్రొద్దుటూరు నియోజకవర్గంలో
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
మైదుకూరు నియోజకవర్గంలో
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
బద్వేలు నియోజకవర్గంలో
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్

**అన్నమయ్య జిల్లా**

రాయచోటిలో
రాయచోటి క్రైం, సంబేపల్లి
పీలేరు నియోజకవర్గంలో
గుర్రంకొండ
రాజంపేట నియోజకవర్గంలో
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

మదనపల్లి నియోజకవర్గంలో
మదనపల్లి రూరల్, అర్బన్
తంబళ్లపల్లె నియోజకవర్గంలో
పిటియం, పెద్దమండ్యెం

కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య

యన్.ఆరీఫ్ అలి రీజినల్ మేనేజర్

ఇర్షాద్ బేగ్ బ్రాంచ్ మేనేజర్

సెల్ :
80740 10854
98854 04140
76720 42522

# వైస్సార్ జిల్లాలో కరువు లేదా..!ఒక్క కరువు మండలం లేదా..?

కేసీ కింద ఆరుతడి పంటలు వేసుకోమంటారు..నీరివ్వరు –ఇదెక్కడి దిక్కుమాలిన ప్రభుత్వం.

కుందూలో నీరున్నప్పుడు చెరువులు నింపరు.. ఇప్పుడు నీరు ఇవ్వాలనుకున్న ఇవ్వలేరు – తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తిన రెడ్యం సోదరులు



**మైదుకూరు మేజర్ న్యూస్ :** వైయస్సార్ జిల్లాలో 36 మండలాల్లో ఒక్క మండలాన్ని కూడా కరువు మండలం గా ప్రకటించకపోవడం ప్రభుత్వం అవగాహనత నానికి, రైతు వ్యతిరేకతకు ప్రత్యక్ష నిదర్శనం అని, అసలు జిల్లాలో కరువే లేదా? కరువు ప్రభుత్వానికి కనిపించదా? రైతాంగ అర్ధనాదాలు వినిపించడం లేదా? అని తెదేపా రాష్ట్ర కార్య నిర్వాహక మాజీ కార్యదర్శి, ఏపీఎస్ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకట సుబ్బారెడ్డి, తెదేపా సీనియర్ నేత, కేసీ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ రెడ్యం చంద్రశేఖర్ రెడ్డి లు తీవ్ర స్థాయిలో ద్వజమెత్తారు. ఖాజీపేట మండలం, దుంపల గట్టులోని రెడ్యం స్వగృహంలో రెడ్యం సోదరులు గురువారం విలేకరులతో మాట్లాడుతూ... జిల్లాలో 50.43% వర్షపాతం తక్కువగా ఉందని, ఈ పరిస్థితుల్లో ఒక్క మండలాన్ని అయినా కరువు మండలం గా ప్రకటించకపోవడంపై వారు తీవ్ర ఆగ్రహం వ్యక్త పరిచారు. కేసీ ఆయకట్టు కింద ఆరుతడి పంటలు వేసుకోవాలని అధికారిక ప్రకటన వెలువడినప్పటికీ నీరెక్కడ అని వారు సూటిగా ప్రశ్నిస్తూ.. ఫైర్లు వేసుకోమంటారు, నీరివ్వరని వారు నిశితంగా విమర్శించారు. కొండపేట, ఏటూరు, చాపాడు, మైదుకూరు కాలువల్లో నీరు ఎక్కడని వారు నిలదీశారు. దువ్వూరు మండలంలో అరకొరగా నీరు వచ్చినప్పటికీ ఉపకాలవల్లో కేవలం 1,2 కిలోమీటర్లు మాత్రమే నీరు వస్తుందని, మిగతా పైర్లకు నీరు అందడం లేదని వారు ఆవేదన చెం దారు. ఆది నిమ్మాయపల్లి ఆనకట్టకు మైలవరం నుంచి నీరు చేరుతు న్నప్పటికీ వాటి ద్వారా కేవలం 291 నుండి 306 కిలోమీటర్లు అంటే కేవలం 15 కిలోమీటర్లు మేరకు మాత్రమే కొంతవరకు నీరు వస్తోందన్నారు. కేసీ కాలువ కింద పాత కడప, చిన్నమాచ పల్లె, పాలంపల్లె చెరువులకు మాత్రమే నీరు వచ్చిందని, మిగతా పుల్లూరు, రావులపల్లె, దుంపలగట్టు, చెముళ్ల పల్లె, కొండపేట చెరువులతోపాటు మిగతా చెరువులకు ఒక చుక్క నీరు చేరలేదని వారు ఆందోళన వ్యక్తపరిచారు. వర్షాలు పడిన సమయంలో రాజోలి వద్ద కుందూ నదిలో పుష్కలంగా నీరు ఉన్నప్పటికీ, ప్రధాన ప్రతిపక్షంగా తాము ఎస్.ఈ. రెడ్డి రాజశేఖర్ రెడ్డి కి, డిఈఈ బ్రహ్మానంద రెడ్డి దృష్టి తెచ్చినప్పటికీ వారు వైసీపీ నేతల ఒత్తిడితో వారు చెరువులకు నీరు ఇవ్వకుండా, చెరువులకు నీరు ఇస్తే నారుపోస్తారని కుంటి సాకులు చెప్పి తప్పించు కున్నారని, నేడు నీరు ఇవ్వాలని అధికారులు భావిస్తున్నా నీరు లేని కారణంగా నీరు ఇవ్వలేకపోతున్నారని వారు సవివరంగా వివరించారు. ప్రభుత్వం తక్షణం కరువు మండలాలపై పున: సమీక్షించి జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి, కరువు పనులు చేపట్టాలని, అధికార ప్రకటన మేరకు కేసీ కెనాల్ కింద ఆరుతడి పంటలకు చివరి అయికట్టు వరకు నీరు ఇవ్వాలని, కేసీ కింద చెరువులను నింపాలని, జిల్లా కలెక్టర్ తక్షణం ప్రభుత్వానికి నివేదిక పంపి కరువు మండలాలుగా ప్రకటించేందుకుచర్యలుతీసుకోవాలని రెడ్యం సోదరులుడిమాండ్చేశారు. విలేకరుల సమావేశంలో తెదేపా మండల నేతలు రెడ్యం నాగేశ్వర్ రెడ్డి, ఇండ్ల వెంకట్‌రెడ్డి, మున్నెల్లి సుబ్బరాయుడు పాల్గొన్నారు.

# కడప జిల్లా వెలుగులోకి 18వ శతాబ్దం నాటి పురాతన విగ్రహం..!



**మైదుకూరు మేజర్ న్యూస్ :**
కడప జిల్లావెలుగులోకి 18వ శతాబ్దం నాటి పురాతన విగ్రహంబ్రహ్మంగారి మఠం మండలం రేకులకుంట గ్రామంలో ఎస్సీ కాలనీ దక్షిణం వైపు గురువారం 18వ శతాబ్దం నాటి విగ్రహము బయలు పడిందని రచయిత హిస్టోరియన్ బొమ్మి శెట్టి రమేష్ మీడియాకు తెలిపారు.బ్రహ్మంగారి మఠంవైస్ ఎంపీపీ కూనపులి రాజశేఖర్ నాయుడు తన పొలాలను దృక్కీ దున్నుచుండగా ఈ విగ్రహం బయటపడగా నాయుడు, నాయిని రమేష్ నాయుడు, పట్రామంచాలవెంకటేష్ తనకు తెలిపారని రమేష్ చెప్పారు.ఈ విగ్రహంలో ఒక మహిళ తన ఎడమచేయి వైపు ఓ చంటి బిడ్డకి చనుబాలు ఇస్తున్న ఇస్తున్నట్లుగా స్పష్టంగా కనబడుతోందని రచయిత అన్నారు.పురాతన గాథ18వ శతాబ్దంలో రేకులకుంట ప్రాంతంలో పెద్ద బుచ్చినాయుడు, చిన్న బుచ్చినాయుడు అను ఇద్దరూ చంటి బిడ్డను ఎత్తుకొని కురులు ఆరబోసుకొని వచ్చిన ఓ మహిళను బలాత్కారం చేయబోయారట.దీంతో ఆ మహిళ వారికి శాపం ఇచ్చిందని రేకులకుంటలోని గ్రామవాసులు కథలుగా చెబుతున్నారు. నాయుల్లు తమను క్షమించమని వేడుకోగా ఆ మహిళ వారికి ఓ వరం ఇచ్చిందట.నా ప్రతిమను ఏర్పాటు చేసుకొని పూజిస్తే మీ వంశా%శీ%కురం అభివృద్ధి చెందుతుందని చెప్పిందని గ్రామ పెద్దలు చెబుతున్నారు.విగ్రహం గురించి మైసూర్ ఆర్కియాలజీ డిపార్ట్మెంట్ డైరెక్టర్ మునిరత్నం రెడ్డికి తెలుపగా ఇది 18వ శతాబ్దం నాటి విగ్రహం అని ఆయన స్పష్టం చేసినట్లు బొమ్మిశెట్టి తెలిపారు.

# అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసేలా జగన్ పరిపాలన



గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమంలో వైఎస్ మనోహర్ రెడ్డి

**పులివెందుల మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసేలా పరిపాలన కొనసాగిస్తున్నారని గడప గడప కి మన ప్రభుత్వం కార్యక్రమంలో పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా గురు వారం పులివెందుల మునిసిపాలిటీ పరిధిలోని స్థానిక రాజీవ్ నగర్ కాలనీ లోని రాముల దేవాలయం (రజక కాలనీ)దగ్గర నుంచి ప్రారంభమై రాజీవ్ నగర్ కాలనీ సచివాలయ పరిధిలోని ,రాజీవ్ నగర్ కాలనీ, రజక కాలనీ తదితర ప్రాంతాల్లోగడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమం మునిసిపల్ ఇంఛార్జి వైఎస్ మనోహర్ రెడ్డి, చైర్మన్ వరప్రసాద్ ఏపీ సివిల్ సప్లైస్ డైరెక్టర్ గంగాధర్ రెడ్డి వైకాపా నాయ కుల ఆధ్వర్యం లో గడపగడపకి మన ప్రభుత్వ కార్యక్రమాలు కొనసాగాయి. ఈ కార్యక్రమాల్లో ముందుగా వార్డు ప్రజలతో ముఖా ముఖిగా మాట్లాడుతూ సమస్యలు తెలుసుకుంటూ కొన్నింటి సమస్యలను సత్వరమే పరిష్కరించే విధంగా అధికారులతో మాట్లాడి చర్యలు చేపట్టడం జరిగింది. మరికొన్నింటిని సంబంధిత అధికారులకు సిఫారసు చేస్తూ, రాబోవు రోజులలో జరగబోయే ఎన్నికలలో జగన్మోహన్ రెడ్డి కి మరియు అవినాష్ రెడ్డికి మద్దతుగా నిలవాలని ప్రజలకు తెలియచేశారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి రెండవ వైస్ చైర్మన్ హాఫీజ్, కౌన్సిలర్ కోడి రమణ పార్నపల్లి కిషోర్ పురుషోత్తం డేనియల్ కోఆప్షన్ చంద్రమౌళి,ఓ తురు రసూల్, శ్రీరాములు, వీరారెడ్డి, పద్మనాభ రెడ్డి, కులయప్ప, సచివాలయ కన్వీనర్ లు, జేసీఏ ఇంచార్జ్ చంద్రమౌళి, కొండలరావు, సచివాలయ సిబ్బంది మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ ఉపాధి కల్పన కై ఉద్యమిద్దాం

43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా డివైఎఫ్ఐ జెండా ఆవిష్కరణ




**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** జమ్మలమడుగు పట్టణంలో ముద్దనూరు రోడ్డు లోని డివైఎఫ్ఐ జెండా స్థూపం వద్ద డివైఎఫ్ఐ43 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు తుడుం.ఎల్లయ్య అధ్యక్షతన డివైఎఫ్ఐ జెండాను జిల్లా కార్యదర్శి వీరనాల.శివకుమార్ ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల.శివకుమార్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుల స్ఫూర్తితో వారి ఆశయ సాధన కోసం భారత రాజ్యాంగం లోని ప్రతి పౌరుడికి బ్రతికే హక్కు కోసం అందరికీ విద్యా అందరికీ ఉపాధి ప్రభుత్వ బాధ్యతగా ఉండాలని కోరుతూ 1980వ సంవత్సరం నవంబర్ 1,2,3 తేదీలలో పంజాబ్ రాష్ట్రం లుధియానా నగరంలో డివైఎఫ్ఐ ని దేశ నలుమూలల నుండి వచ్చిన ఆనాటి యువతి యువకులు ఏర్పాటు చేశారని తెలిపారు. అప్పటినుండి ఇప్పటివరకు అవిశ్రాంతంగా పోరాడుతూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న డివైఎఫ్ఐ 43 సంవత్సరాల కాలంలో భారతదేశంలో ఘనమైన చరిత్రను నిర్మించిందని తెలిపారు. నేడు అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశంలో నిరుద్యోగాన్ని పేదరికాన్ని దళితులు ఆదివాసీలు మహిళలు మైనార్టీల పై దాడులు దౌర్జన్యాలు పెంచారని ఆరోపించారు. దేశంలో యువత అభివృద్ధి చెందాలి అంటే అందరికీ వారి శక్తి సామర్థ్యాలకు తగిన ఉపాధి కల్పించాల్సి ఉంది కానీ మోడీ ప్రభుత్వం ఇందులో ఘోరంగా వైఫల్యం చెందిందని ఆరోపించారు. యువతకు ఉపాధి కల్పన కేంద్రాలుగా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు అప్పనంగా కట్టబెట్టడం ఉన్న దేశీయ చిన్న చిన్న పరిశ్రమలు మూతపడేలాగా చేయడం వల్ల 6 కోట్ల ఉద్యోగాలు ఊడిపోయాయని తెలిపారు. కేంద్రంలో 10 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్న రాష్ట్రంలో లక్షలాది ఉద్యోగాలు ఖాళీగా ఉన్న భర్తీ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ కి అన్యాయం చేసిన విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటుపరం చేయడానికి సిద్ధమైన కడపలో ఉక్కు నిర్మాణాన్ని చేయలేమని తెగేసి చెప్పినా ప్రత్యేక హోదా ఇవ్వము అన్న మణిపూర్లో మహిళలను అర్ధ నగ్నంగా ఊరేగించిన దళితులు మైనార్టీలు మహిళలపై హత్యలు అత్యాచారాలు దాడులు పెంచి దుర్మార్గంగా వ్యవహరించిన సరే రాష్ట్రంలోని అధికార ప్రతిపక్ష పార్టీలైన వైయస్సార్సీపి తెలుగుదేశం జనసేన మోడీ జపం మానలేదని ఆవేదన వ్యక్తం చేశారు. యువతను పోరాటంలోకి రాకుండా డ్రగ్స్ మత్తు వైన్ అశ్లీలత వైపు మళ్లిస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి సందర్భంలో యువతి యువకులందరూ ఐక్యంగా ఉండి పోరాడి చదువుకు తగ్గ ఉద్యోగం యువత సామర్థ్యానికి తగ్గ ఉపాధి సాధించుకోవాలని పిలుపునిచ్చారు. అందుకే డివైఎఫ్ఐ అవినీతి అంతం డ్రగ్స్ అంతం నిరుద్యోగమంతం డివైఎఫ్ఐ పంతం నినాదంతో పనిచేస్తుందని తెలిపారు. అత్యంత దుర్మార్గంగా పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ దాడులను ఖండించకుండా ఓటింగ్‌కి దూరంగా ఉన్న మోడీ విధానాన్ని తప్పు పట్టారు. న్యాయ బద్ధంగా మన దేశం ఎప్పుడు పాలస్తీనా ప్రజలకు అండగా నిలిచిందని కేవలం ప్రజల మధ్య మత విద్వేషాన్ని రెచ్చగొట్టి లబ్ధి పొందడానికే మోడీ ప్రభుత్వం ఓటింగ్ లో పాల్గొనలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్ష,కార్యదర్శులు ఎల్లయ్య, తులసీశ్వర్ యాదవ్, నాయకులు సురేష్,నాగేంద్ర,ఉదయ్,రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# సాయి బాబా ఆలయంలో ప్రత్యేక పూజలు,అన్నదానం



**పులివెందుల మేజర్ న్యూస్ :** పులివెందుల పార్నపల్లి రోడ్డు రిషి స్కూల్ ఎదురుగా కొలువై ఉన్నటువంటి శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం పురస్కరించుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు, ప్రత్యేక అలంకారంలో స్వామి వారు దర్శనాన్ని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో భాగంగా స్వామివారికి ఉదయాస్తమాన పంచామృత అభిషేకం సహస్రనామార్చన అష్టోత్తర శతనామా వళి ప్రత్యేక అలంకారంలో స్వామివారు కనువిందుగాదర్శనాన్నిఇవ్వడం జరిగి ంది. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ శ్రీ రామ సుబ్బయ్య మాట్లాడుతూ ప్రతి గురు వారం ఆలయ ప్రాంగణంలో భక్తుల సహాయ సహకారాలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు అన్నదాన కార్యక్రమాలు చేయడం జరుగుతుందని, భక్తులు ఎంతో నమ్మకంతో ఈ ఆలయానికి వచ్చి తమ మొక్కులు చెల్లించుకోవడం జరుగుతోందని వాటిలో భాగంగానేప్రతిగురువారంపెద్దసంఖ్యలో అన్నదాన కార్యక్రమాలు భక్తుల సహాయ సహకారాలతో చేపట్టడం జరుగు తుందన్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేసినటువంటి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సేవ నిర్వాహకులు, అన్నదాన ఉదయ దాతలు, భక్తులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలిపై అనుచిత వ్యాఖ్యలు

**- ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డిని సస్పెండ్ చేయాలని డిమాండ్**



**జమ్మలమడుగు మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మద్యం సేకరణ, బేవరేజెస్, డిస్టిలరీల రూపంలో జరుగుతున్న అవినీతిని ప్రశ్నించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పుంధేశ్వరి పట్ల దురుసుగా ప్రవర్తించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి ని వెంటనే వైఎస్ఆర్సీపీ పార్టీ నుండి సస్పెండ్ చేయాలని బిజెపి యస్సీ మోర్చా నాయకులు మేకల ఆంజనేయులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడి ప్రధాని అయిన తర్వాత యుపీఐ లావాదేవీలు 1రూపాయి నుండి కోటి రూపాయల వరకు అన్ని రకాలుగా చెల్లిస్తున్నారు అని టీ బంకులో , కిరాణా షాపులో చివరికి బిక్షమేత్తే వారు కూడా యూపీఐ లావాదేవీలు చేస్తుంటే ఈ ముఖ్యమంత్రి ఎందుకు ఆన్లైన్ లావాదేవీలు నిర్వహించడం లేదని అసలు విడతలు వారీగా మద్యపాన నిషేధం చేస్తానన్న ఈ ముఖ్యమంత్రి ఎక్కడ నిషేదిస్తున్నారు ఇప్పటికే దాదాపు నాలుగున్నర సంవత్సరాలు దాటిన ఎందుకు మద్యపానాన్ని నిషేదించక పోగా 2024 వరకు లైసెన్సులు పొడిగించడం దారుణమని తక్షణమే మద్యపాన నిషేధం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రాజ శేఖర్,నాగరాజు, గణేశ్, తులసీ, ముని, రాజు తదతరులు పాల్గోన్నారు

## అర్ధం లేని ఆరోపణలు చేయడం సరికాదు



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్:** స్థానిక ఎమ్మెల్యే రాచమల్లు, వైకాపా పాలనపై టీడీపీ నాయకులు అర్ధంలేని ఆరోపణలు చేస్తున్నారని, ఇది ఏ మాత్రం శ్రేయస్కరం కాదని మున్సిపల్ వైస్ చైర్మన్ ఆయిల్ మిల్ ఖాజా పేర్కొన్నారు. గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతోందని టిడిపి నాయకులు పేర్కొనడం విడ్డూరంగా ఉందన్నారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం చేకూర్చే అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేయడాన్ని రాక్షస పాలన అంటారా అని ప్రశ్నించారు. గతంలో హత్యకు గురైన నందం సుబ్బయ్యపై 12 కేసులు ఉన్నాయని అతని హత్య కేసుకు సంబంధించి పోలీసులు 24 గంటల్లోనే నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకున్నారని అన్నారు. తమది కుట్రలు, కుతంత్రాలు చేసే తత్వం కాదని శాంతి యుత వాతావరణం ఉండాలన్నదే తమ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు కింగ్ బాషా పాల్గొన్నారు.

## ప్రజాసమస్యలు తెలుసుకోవడానికి ప్రతి ఇంటికి జనసేన

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి ప్రతిఇంటికి జనసేన కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు మదనపల్లె జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు పేర్కొన్నారు.ఆయన ఆధ్వర్యంలో 14వ రోజైన బుధవారం రాత్రి జనసేన సీనియర్ నాయకులు దారం హరిప్రసాద్,ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనిత అధ్యక్షతన మండలంలోని కొత్తవారి పల్లె,రెడ్డిగానిపల్లిలో ప్రతి ఇంటికి జనసేన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీరామ రామాంజనేయులు మాట్లాడుతూ వైకాపా పాలనలో ప్రజల అష్టకష్టాలు పడుతున్నారన్నారు.ప్రజలు కష్టాలు తీరాలంటే జనసేన – టిడిపి కూటమి అధికారంలోకి రావాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ నేపథ్యంలో ఒంటరి మహిళ నివసిస్తున్న ఇల్లుపైన వున్న సిమెంటు పెంకులు చీలికలు,వర్షాలకు ఇల్లు ఉరుస్తూ మీరు చేరుతుంది.దీంతో పక్కింట్లో పసిపిల్లలతో తలదాచుకోవాలని దుఃఖంతో చెప్పడం చాలా బాధాకరమన్నారు.దీనిపై చలించిన శ్రీరామ రామాంజనేయులు ఆమహిళ ఇంటికి కొత్త రేకులు వేయిస్తామని హామీ ఇచ్చారు.ఈ ఉమ్మడి చిత్తూరుజిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనిత,జనసేన నాయకులు ధరణి,మల్లికార్జున,తొక్కోల శివప్రసాద్,గంగాధర్,వెంకటేష్,శంకర,ముఖేష్,శివ,మైనారిటి నాయకులు అయాజ్,జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

## పాడి రైతులకు లబ్ది చేకూరులే చర్యలు తీసుకోండి

**రైల్వే కోడూరు మేజర్ న్యూస్ :**ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం ద్వారా గురు వారం రైల్వే కోడూరు నియోజకవర్గ పరిధిలో 5 మండలాల్లో ఎక్కువ మంది పాడి రైతులకు లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని పశువర్ధన శాఖ అధికారులను, రైల్వే కోడూరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి మాట్లాడుతూ పూర్తి వివరాలను సమావేశంలో వివరించారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకంపై సమన్వయ సమావేశం రైల్వే కోడూరు కార్యాలయం నందు నిర్వహించారు.

## బాబు తోనే భవిష్యత్తు గ్యారంటీ-భూపేష్

**యర్రగుంట్ల మేజర్ న్యూస్:**తెలుగుదేశం పార్టీ ప్రకటించిన మేనిఫెస్టోలోని హామీలు అమలు ద్వారానే రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు భరోసా లభిస్తుందని, పేద ప్రజలకు జీవన విధానంలో మార్పులు వస్తాయని జమ్మలమడుగు నియోజకవర్గ ఇన్చార్జ్ చదిపిరాళ్ల భూపేష్ రెడ్డి అన్నారు. గురువారం శాంతినగర్ కాలనీ 13 వార్డులో పార్టీ శ్రేణులతో కలిసి ఆయన బాబు తోనే భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రంజాన్ తోఫా క్రిస్మస్ కానుక సంక్రాంతి కానుక పేద ప్రజలకు ఇచ్చేవారని గుర్తు చేశారు ఇప్పుడున్న వైసీపీ ప్రభుత్వంలో పేదవారికి ఒక బియ్యం తప్ప ఏమి ఇవ్వడం లేదని అన్నారు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే పేద బడుగు బలహీన వర్గాలు బాగుపడతాయని తెలిపారు రానున్న ఎలక్షన్ లో అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లు లా చూసుకునే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు అలాగే తనని ఎమ్మెల్యేగా గెలిపించాలని ఇక్కడి ప్రజలను కోరారు

## టిడిపి నుంచి వైసీపీలోకి 40 కుటుంబాలు చేరిక



బద్వేల్ రూరల్ మేజర్ న్యూస్ : బద్వేల్ మున్సిపాలిటీలోని ఐలమ్మ కాలనీలోని 40 కుటుంబాలు ఎమ్మెల్సీ దేవసాని గోవిందరెడ్డి, ఎమ్మెల్యే సుధా ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి పార్టీలో చేరారు, అనంతరం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి , వైస్ చైర్మన్ గోపాలస్వామి, సాయికృష్ణ , కేశవ రెడ్డి , సుందరం రెడ్డి , యద్దా రెడ్డి , పుట్ట శ్రీరాములు పోల్ రెడ్డి , మల్లేశ్వర్ రెడ్డి వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాదిగల విశ్వరూప సభకు తరలిరండి

**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** మాదిగల ఎస్సి రిజర్వేషన్ కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ హైదరాబాదులో చేపట్టిన మాదిగల విశ్వరూప సభకు ప్రతి గడప నుండి మాదిగలు జనతరంగమై తరలిరావాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు భాస్కర్, ఎం ఎస్ పి ఇన్చార్జి వేట మల్లికార్జునలు పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని గుండ్లపల్లి, గోపి దిన్నె, ఆర్ ఎన్ తాండ, కొటాల, పంచాయతీలలోని దళితవాడలలో ముమ్మరంగా పర్యటించి మాదిగల విశ్వరూప సభ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మాదిగల చిరకాల వాంఛ ఎస్సీ వర్గీకరణ సాధనకు ఈ విశ్వరూప సభ ప్రతిష్టాత్మకంగా మారిందని ప్రతి ఒక్క మాదిగ తరలివచ్చి ఎస్సీ వర్గీకరణ సాధన కోసం సమిష్టిగా పోరాటం చేయాల్సి ఉందన్నారు. ఈ విశ్వరూప సభకు దేశంలోని పలువురు నాయకులు, ప్రజా ప్రతినిధులు, హాజరవుతున్నారని కాన మాదిగ సోదరులు ప్రతి ఒక్కరు తమ సమస్యగా ఎంచుకొని తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఎంఆర్పిఎస్, ఎం ఎస్ పి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన “అమృత కలశ” యాత్ర..

**కడప మేజర్ న్యూస్:** ఆజాదీకా అమృత మహొత్సవాల్లో ని “మెరి మిట్టి- మెరా దేశ్” కార్యక్రమంలో భాగంగా చివరి ఘట్టమైన అమృత కలశ” ఢిల్లీ యాత్ర గురువారం విజయవంతంగా ముగిసినట్లు అక్కడికి వెళ్లిన ప్రతినిధులు తెలిపారుఈ సందర్భంగా ఉమ్మడి కడప జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు మరియు మున్సిపాలిటీ లో పరిధి లో సేకరించిన మట్టి తో కూడిన “అమృత కలశాల” తో 65 మంది బృందంతో కడప నుండి ప్రత్యేక రైల్లు లో న్యూఢిల్లీకి బయలుదేరి వెళ్లారు, ఢిల్లీలో జాతీయ జెండాలు చేత పట్టి “వందేమాతరం” అనే నినాదాలతో “కర్తవ్య పద్” నందు అమృత కలశాలను సమర్పించినట్లు తెలిపారు ఢిల్లీలో రెండు రోజులపాటు జరిగిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాల అనంతరం దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రసంగించారు అన్నారు ఈ ఢిల్లీ యాత్ర కార్యక్రమానికి మైదుకూరు కు చెందిన వాగ్దాడం శివశంకర్, పులివెందుల కు చెందిన రాజు ఉమ్మడి కడప జిల్లా నుండి ఢిల్లీకి బయలుదేరిన 65 మంది బృందానికి నోడల్ ఆఫీసర్లుగా వ్యవహరించడం జరిగింది.దేశం లోని వివిధ రాష్ట్రాల నలుమూలలో నుండి లక్షల సంఖ్యలో పాల్గొన్న కార్యక్రమానికి తాము పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని ఇలాంటి కార్యక్రమానికి పాల్గొనడానికి అవకాశం కల్పించిన కడప జిల్లా నెహ్రూ కేంద్ర యువ అధికారి మణికంఠ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## జిల్లా సమైక్య అధ్యక్షురాలుగా శోభారాణి

**కడప మేజర్ న్యూస్ :**మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలుగా బి మఠం మండలానికి చెందిన ఓ శోభారాణి ఎన్నికయ్యారు. గౌరీ దేవి అధ్యక్షతన ఏర్పాటైన బడ్జెట్ సమావేశానికి డి ఆర్ డి పిడి ఆనందా నాయక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 2022 -23 సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ పై కులంకషంగా చర్చించారు. 2023 24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి చేపట్టబోయే కార్యక్రమాలు సమైక్య బడ్జెట్ పై తీర్మానాలు చేశారు. నూతన పాలకవర్గాన్ని ఎంపిక చేశారు ఉపాధ్యక్షురాలుగా కలసపాడు మండలానికి చెందిన డి రోస్లీ రాణి కార్యదర్శిగా కాజీపేట మండలానికి చెందిన సుజన, సంయుక్త కార్యదర్శిగామైలవరం మండలానికి చెందిన తహరున్నిసా , కోశాధికారిగా సిద్ధవటం మండలానికి చెందిన బి సువర్ణ లు ఎంపికయ్యారు. ఈ సమావేశంలో డిపిఎం హర ప్రసాద్ రాజు సమైక్య సిబ్బంది పాల్గొన్నారు..

## భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం...

**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్:**స్థానిక గోపవరం పంచాయతీ పరిధిలోని ఆచార్య కాలనీ లో మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, నంద్యాల కొండారెడ్డి ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం ఇంటింటికీ వెళ్లి తెలుగుదేశం పార్టీ ప్రవేశ పెట్టిన మేనిఫెస్టో లోని మహాశక్తి,తల్లికి వందనం,దీపం పథకం,ఉచిత బస్సు ప్రయాణం,అన్నదాత పథకం,బీసీలకు రక్షణ చట్టం,ఇంటింటికీ మంచి నీరు, ఐదేళ్ళలో పేదల ఆదాయం రెట్టింపు పథకాలను వివరిస్తూ,జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం చేసే అరాచక పరిపాలనను ప్రజలకు తెలియజేస్తూ రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేసి చంద్రబాబుని మళ్ళీ ముఖ్యమంత్రిని చేస్తే రాష్ట్రంలో అభివృద్ధి- సంక్షేమం అనే కార్యకలాపాలు జరుగుతాయని తెలియజేస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన వెంటనే మీ సమస్యలు తీరుస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య,మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామి రెడ్డి, కడప పార్లమెంట్ సెక్రెటరీ సిద్దారెడ్డి నాగమునిరెడ్డి రాజుపాలెం మాజీ మండల అధ్యక్షులు రామచంద్ర రెడ్డి స్థానిక మహిళ నాయకురాలు లక్ష్మి,అలవేలు,శైలజ,కానాల జ్యోతి,దేవి,స్వాతి,పావని,నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ

**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్** స్థానిక రూరల్ పరిధిలో కామనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని చౌడూరు గ్రామంలో కుటుంబ డాక్టర్ ప్రోగ్రాంలో పాల్గొన్న డా.హనీఫ్ బాబ విద్యార్థులకు కంటి అద్దాలను పంపిణీ చేశారు. గత నెలలో పీ.హెచ్ సీ ఏరియాలో రెండు వేల మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించగా 412 మంది విద్యార్థులకు కంటి లోపాలు ఉన్నట్లు గుర్తించడమైనది ఈ కార్యక్రమంలో ఆప్తాలమిక్ పారా మెడికల్ ఆఫీసర్ శ్రీ యం.ఎస్.తేజ సార్ , హెల్త్ సూపర్వైజర్ బి.ఏ.వర ప్రసాద్,ఎం ఎల్ హెచ్ పి గౌతమి, ఆరోగ్య కార్యకర్త వేదామణీ,ఆశా కార్యకర్త లు వెంకట సుబ్బమ్మ పద్మావతి సంజమ్మ పాల్గొన్నారు.

## ప్రవీణ్ రెడ్డి అజ్ఞాతంలోకి వెళ్లడం రాజకీయ భవిష్యత్తుకు మంచిది కాదు

**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్:** స్థానిక పురపాలక పరిధిలో గురువారం 32 వార్డు కౌన్సిలర్ వంశీధర్ రెడ్డి మాట్లాడుతూ గత నెల 28వ తేదీ వైసీపీ సామాజిక సాధికార బస్సు యాత్ర సందర్భంగా దళిత వైసిపి కార్యకర్త బెనర్జీ పై పట్టణ తెలుగు యువత పట్టణాధ్యక్షులు భరత్ రెడ్డి, టిడిపి నాయకుడు వాటర్ ప్లాంట్ రాము దాడి చేసిన నాటి నుండి ప్రవీణ్ అజ్ఞాతంలోకి వెళ్లారని, ఇది పలు అనుమానాలకు తావిస్తోందని ప్రజలు అనుకుంటున్నారని, ప్రవీణ్ కుటుంబ సభ్యులు కూడా ప్రవీణ్ కు సంబంధం లేదనే అంటున్నారని, ఆ విషయం నిజమైతే వెంటనే ప్రవీణ్ అజ్ఞాతం వీడి నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవాలని సూచించారు. అజ్ఞాతం లోకి వెళ్లడం ఆయన రాజకీయ భవిష్యత్తుకు కూడా మంచిది కాదన్నారు.

## హామీలన్నీ నెరవేర్చిన సీఎం జగన్

**నందలూరు మేజర్ న్యూస్:** ప్రజలకు చెప్పిన హామీల్లో 98 శాతం హామీలను నెరవేర్చిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని రాజంపేట శాసనసభ్యులు మేద మల్లికార్జున్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం నందలూరు మండలంలోని నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామ పంచాయతీ షాదీ ఖానా నందు వైయస్ఆర్సీపీ ప్రజాప్రతినిధులతో, సచివాలయ కన్వీనర్లతో, గృహ సాధులతో జగనన్న ఎందుకు కావాలంటే కార్యక్రమం మండల పార్టీ కన్వీనర్ అన్నం నాగేంద్ర అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజంపేట శాసనసభ్యులు మేడా వెంకట మల్లికార్జున్ రెడ్డి, నందలూరు మండల అధ్యక్షులు మేడా విజయభాస్కర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు మేడా వెంకట మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి సీఎం జగన్మోహన్ రెడ్డి ఎన్నో కార్యక్రమాలను ముందుకు తీసుకెళు తున్నారన్నారు. కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ అనుదీప్, మండల పార్టీ అధ్యక్షుడు అన్నం నాగేంద్ర, మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు పల్లె మాధవి, జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ అమీర్, సర్పంచ్ జంబు సూర్యనారాయణ, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గౌబ్బిళ్ళ త్రినాథ్, వైయస్సార్సీపి రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి నడివీధి సుధాకర్, గృహ సారథులు, వాలంటీర్లు, సచివాలయం కన్వీనర్లు పాల్గొన్నారు.

## మండల పార్టీ మహిళా అధ్యక్షురాలిగా పల్లె మాధవి

**నందలూరు మేజర్ న్యూస్:** నందలూరు మండలం నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీకి చెందిన పల్లె మాధవి వైఎస్ఆర్ సీపీ మండల పార్టీ మహిళా అధ్యక్షురాలిగా ఎన్నికయింది. ఎన్నికైన సందర్భంగా రాజంపేట ఎమ్మెల్యే మేడ వెంకట మల్లికార్జునరెడ్డి , ఎంపీపీ మేడ విజయభాస్కర్ రెడ్డి లు శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు పల్లె మాధవి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయం కోసం తన శాయశక్తుల కృషి చేస్తానని, తనపై నమ్మకంతో ఈ పదవి అప్పచెప్పినందుకు ఎమ్మెల్యే మేడా మల్లికార్జున్ రెడ్డికి, ఎంపీపీ మేడ విజయభాస్కర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.